بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ  نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ  وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 7
సంచిక : 34
వార్షిక చందా 600/-రూ॥

25 ఆగష్టు 2022 క్రీ, శ. 26 మొహర్రం 1444 హి,ఖ. 25 జహూర్ 1401 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

رَبَّنَا لَا تُزِغۡ قُلُوۡبَنَا بَعۡدَ اِذۡ هَدَیۡتَنَا وَهَبۡ لَنَا مِنۡ لَّدُنۡكَ رَحۡمَةً ۚ اِنَّكَ اَنۡتَ الۡوَهَّابُ

**అనువాదం: ఓ మా ప్రభువు! నీ ఉపదేశము మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాకా!. మాకు నీ అనుగ్రహమును ప్రసాదించుము. నిశ్చయముగా నీవే వర ప్రదాతవు. (అలే ఇమ్రాన్: 09).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِكۡ لَنَا فِيۡ عُمُرِهٖ وَاَمۡرِهٖ

**ఒక ప్రాపంచికుడు కూడ సఈర్‌లో బంధించ బడుతాడు. అతడు తపించిన కోరికలు ఎన్నడు తీరవు. కాని స్వచ్ఛమైన సంతోషం మాత్రం నిష్టాపరులకే దక్కుతుంది. వారి కోసం రెండు స్వర్గాలని అల్లాహ్ తాలా వాగ్దానం కూడ చేశాడు.**

**(హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశములు:-)**

మానవుడు ఈ ప్రపంచంలో ఏమి కోరుకుంటున్నాడు? అని ఒక్కసారి ఆలోచించి చూడుము. మానవునికి ఈ ప్రపంచంలో సు:ఖము, సౌలభ్యం దొరకాలన్నదే అతని అతి పెద్ద కోరిక. ఇందుకోసం అల్లాహ్ తాలా ఒకే మార్గాన్ని నిర్ణయించాడు. ఆ మార్గం నిష్టాపరతతో కూడిన మార్గం. మరొక విధముగా చెప్పదలచినచో అది ఖుర్ఆన్ కరీం యొక్క మార్గం, లేదా ఆ మార్గాన్ని సిరాతే ముస్తఖీమ్ అని కూడ పిలువ వచ్చును.

అవిశ్వాసుల వద్దకూడ సిరి సంపదలు, ఆస్తులు ఉంటాయి. వారు వాటి ద్వార సు:ఖ సంతోషాలను, విలాసాలను పొందుతూ ఆనందిస్తుంటారు కదా అని ఎవరు భావించకండి. ఎందుకనగా ప్రాపంచిక దృష్టితో ఒక విధముగా చెప్పదలచినచో నీచమైన ప్రాపంచికతకు గురైన లేక ప్రపంచాన్నే సర్వముగా భావించు వారికే అవి సు:ఖమయమైనవిగా కనిపిస్తుంటాయి. కాని వాస్తవానికివారు ఒక తపనకు, ఒక దు:ఖానికి గురై ఉంటారు. మీరు కేవలం వారి ముఖ ఆనందాలను చూస్తున్నారు. కాని నేను మాత్రం వారి మనస్సును చూస్తున్నాను. వారు ఒక సఈర్, సలాసిల్ మరియు అఘ్‌లాల్‌లో బంధించబడ్డారు.వారిని గూర్చి ఇన్నా అఅతద్‌నా లిల్ కాఫిరీన సలాసిలా వ అఘ్‌లాలన్ వ్వ సఈరన్ (ద్దహర్:5) అనగా వారు పుణ్యమార్గాల వైపు రాలేరు, వారి దుర్బుద్ధి వలన అల్లాహ్ వారిని వదిలి వేయడంతో వారు చివరికి జంతువులు, పశువుల కంటే హీనమైన దుర్గంధపు జీవితాన్ని జీవిస్తుంటారు. వారు ఎల్లప్పుడు ప్రాపంచికతనే చూస్తుంటారు. ఫలితముగా భూమిపై పడుతూనే ఉంటారు. ఆపై వారి మనస్సులోలోపల ఒక ఈర్ష్య, నిస్సహాయత వలన కోపం రగులుతుంది. ఒకవేళ ధనములో తగ్గుదల వచ్చినచో దానిని సంపాదించుటకు ప్రణాళికలు వేస్తారు, అందులో విజయం లభించనిచో ఇంకా క్రుంగికుశించి పోతుంటారు. కొన్ని సందర్భాలలో వారు తమను తాము అదుపు చేసుకోలేక, పిచ్చివారిగా మారిపోతుంటారు. లేదా కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉంటారు. అధర్మికుడు సఈర్ రహితముగా ఉండలేడు. అందుకే ఏ మనశ్శాంతి, సు:ఖ సంతోషాల కోసం వారు తపనపడుతారో ఆ మనశ్శాంతి, సు:ఖ సంతోషాలు వారికి దక్కవు. ఒక త్రాగుబోతు ఒకసారి త్రాగిన తరువాత మళ్ళీ మళ్ళీ త్రాగాడానికి ప్రయత్నించినట్లు, పరితపించినట్లుగానే ఒక ప్రాపంచికుడు కూడ సఈర్‌లో బంధించ బడుతాడు. అతడు తపించిన కోరికలు ఎన్నడు తీరవు. కాని స్వచ్ఛమైన సంతోషం మాత్రం నిష్టాపరులకే దక్కుతుంది. వారి కోసం రెండు స్వర్గాలని అల్లాహ్ తాలా వాగ్దానం కూడ చేశాడు.

**మానవులు ఏ కాలంలోనైన ఈ భూమి మీద జీవించిన కూడ వారి ఆత్మలన్నియు ఏకం చేయబడుతాయి. అప్పుడు ప్రతీకాలపు ప్రవక్త ను వారి ముందుకు తీసుకరావడం జరుగు తుంది. వారు తమ జాతిని గూర్చి సాక్ష్యాన్ని ఇస్తారు.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు అన్నహల్ అధ్యాయపు 85 వ సూక్తి **వయౌమ నబ్అసు మిన్ కుల్లి ఉమ్మతిన్ షహీదన్ సుమ్మ లా యూజను లిల్లజీన కఫరూ వలా హుం యుస్‌తఅతబూన్** ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: (గత సంచికత తరువాత)

అనుమతించబడినప్పుడే సిఫారిస్సులు చేయబడును అనే విషయం ఖుర్ఆన్ మరియు హదీస్‌ల ద్వారా స్పష్టముగా తెలుస్తుంది. ఖుర్ఆన్‌కరీంలో అల్లాహ్ తాలా "వలా తన్‌ఫఉ ష్షఫాఅతు ఇందహు ఇల్లా లిమన్ అజినలహు (సబా: విభాగం 3) అనగా అల్లాహ్ తాలా అనుమతించిన వారి కొరకే చేయబడినట్టి సిఫారిస్సు వారికి ప్రయోజనాన్ని కల్గించును అని" తెలిపాడు. అదే విధముగా యూనూస్ అధ్యాయపు 1వ విభాగం మరియు తాహా అధ్యాయపు 6వ విభాగంలో కూడ ఈ విషయాన్ని గూర్చిన ఆంశం గలదు. బఖ్రాహ్ అధ్యాయపు 34వ విభాగంలో కూడ ఈ ఆంశమే గలదు. హదీస్‌లలో కూడ సిఫారిస్సు కొరకు అనుమతి అనే పదాన్ని వాడడం జరిగింది. ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5, పుట 43లో హజ్రత్ అబూబకర్ రజి కథనము గలదు. సుమ్మ యుజను లిల్ మలాఇకతిహి వన్నబియ్యీన వ ష్షుహదాఇ అన్ యష్‌ఫఊ అనగా దేవదూతలు, ప్రవక్తలు, అమరులకు అల్లాహ్ తాలా సిఫారిస్సు చేయు భాగ్యాన్ని కల్పించును.

ఖుర్ఆన్‌కరీంలోని మరొక అర్థం కూడ అనుమతి అని తెల్పుచున్నది. అల్ ముర్సలాత్ అధ్యాయంలో " వలా యుజన లహుం ఫయఅతజిరూన అనగా అవిశ్వాసులకు కారణాలు చెప్పుకోవడానికి కూడ అవకాశం లభించదు. అనగా వారు తమ అసలు కారణాలను చెప్పుకొని తద్వారా ప్రయోజనాన్ని పొందు ఎలాంటి అవకాశాన్ని వారికి కల్పించబడదు. " అని గలదు.

ప్రళయదినమున ప్రవక్తలు సాక్షులుగా నిలుస్తారు అని చెప్పబడిన విషయానికి నాదృష్టిలో అర్థమేమనగా, ప్రవక్తల సాక్ష్యమనగా వారి ఆదర్శవంతమైన నడవడిక. దైవ గ్రంథము మాపై ఈ ప్రభావాన్ని చూపింది అని వారు తమ నడవడికను చూపుతారు. అంతేగాకా ఆ బోధనలను అనుసరించడం వలన తమకు అల్లాహ్ సాన్నిహిత్యం లభించదని, ఫలితముగా ఎక్కడి నుండో ఈ స్థాయికి చేరుకున్నామని కూడ వారు తెలుపుతారు. అప్పుడు అల్లాహ్ తాలా మా దైవగ్రంథ వైభవం వలన ఆధ్యాత్మిక శక్తులు పొంది మా ప్రవక్తలు ఇంతటి అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. కాని మీరు మాత్రం మా దైవ గ్రంథాన్ని వ్యతిరేకిస్తూ మీ స్థాయి నుండి ఇంకా క్రిందికి ఎంతగా దిగజారిపోయారో చూడండిఅని అల్లాహ్ తాలా అవిశ్వాసులను ఇంకా అవమానిస్తాడు.

ప్రతి ప్రవక్త దైవ గ్రంథ ఫలితానికి ఆచరణాత్మక ఉదాహరణగా నిలుస్తాడు. ఈ కారణం వలనే ప్రవక్త లేకుండా దైవ గ్రంథం రాదు. ప్రవక్త ద్వారానే దైవ గ్రంథ గొప్పతనం తెలుస్తుంది. అట్టి గ్రంథం ద్వారా ప్రవక్త ఘనతకూడ తెలుస్తుంది. (తఫ్సీరే కబీర్, సంపుటి 4, పుట214).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2067) హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. మరియు వారే స్వయముగా కథనము చెప్పారు. "ఎవరైతే తన సంపదలో సంవృద్ధిని కోరుకుంటారో (ఇతరుల కంటే ఎక్కువగా సత్కార్యములు చేయు అవకాశంను పొందాలనుకుంటారో) మరియు దీర్ఘాయుష్షును పొందాలనుకుంటారో వారు తమ బంధువు మిత్రులపట్ల కనికరముతో వ్యవహరించాలి" అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను.

(2070) హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఖలీఫా అయినా తరువాత వారు ఇలా అన్నారు. " నా కుటుంబ సభ్యులకు తిండి పెట్టలేని వృత్తిని నేనే చేసేవాడిని కాదనే విషయం నా జాతి ప్రజలందరికి తెలుసు. కాని ఇప్పుడు నేను ముసల్మానుల ఉన్నతికి చెందిన కార్యక్రమానికి బాధ్యుడనైనాను. కావున ఇకపై అబూబకర్ కుటుంబ సభ్యులు బైఅత్‌మాల్ నుండి జీవనభృతిని పొందెదరు. బదులుగా (అబూబకర్) ముసల్మానుల కొరకు అట్టి ధనముతో వ్యాపారం నిర్వహించును. (వ్యాపారం ద్వారా వారి సంపదను రెట్టింపు చేయును.

(2071) హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు రిజ్వానుల్లాహ్ అజ్మయీన్ వారి పనులు వారే చేసుకునేవారు. వారి నుండి చెమట వాసన వచ్చేది. అప్పుడు వారితో " మీరు స్నానం చేసుకొని వచ్చినచో బాగుండేది" అని అనేవారు. (బుఖారి సంపుటి 4, కితాబుల్ బుయూఉ ప్రచురణ 2008, ఖాదియాన్)

**ఈ సంచికలోని ఆంశాలు:**

1⇔ జుమా ప్రసంగం 01 జులై 2022 ............ 2వ పేజిలో.

2 ⇔ హుజూర్ అన్వర్ గారి పర్యటనల నివేదిక .........9వ పేజిలో.

3 ⇔ ప్రశ్నలకు హుజూర్ అన్వర్ గారి జవాబులు......11వ పేజిలో.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలంలో తిరుగుబాటు దారులతో చేసిన యుద్ధాల ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలో బెహ్‌రైన్‌లో 9వ యుద్ధంను గూర్చి ప్రస్తావించబడుచుండెను.

హజ్రత్ ఆలా రజి తన సైన్యాన్ని ఈ దుఆను పఠిస్తూ సముద్రంలోకి మీ ఒంటెలు లేదా గుర్రాలతో దూకండి అని ఆదేశించారు. కావున ముసల్మానులు కూడ తమ సైన్యాధ్యక్షుడు హజ్రత్ ఆలా బిన్ హజ్‌రమి రజిను అనుసరిస్తూ వారి వెనకాల తమ గుర్రాలు, గాడిదలు, ఒంటెలు, కంచర గాడిదలపై కూర్చొని సముద్రంలోకి ప్రవేశించారు. ఆ తరువాత దేవుని మహత్యం చూడండి. ఆ సముద్రాన్ని ఎలాంటి నష్టం లేకుండా దాటారు.

ఇప్పుడు నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావన చేయుదును. వారిలో ఇద్దరు బుకీనా ఫాసూకు చెందిన మన ఇద్దరు నవయువకులు ఉన్నారు. వీరు 11 జూన్ సాయంత్రం తమ ప్రాంతంలోని డోరి రీజన్‌కు చెందిన ఒక గ్రామంలో ఉండగా ఆ గ్రామంపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఆ దాడిలో చాలా మంది ప్రజలు మృతి చెందారు. వారిలో మన ఈ ఇద్దరు నవయువకులు కూడ ప్రాణాలు కోల్పోయారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 01 జులై 2022, (01 వఫా 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَ اِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలంలో తిరుగుబాటు దారులతో చేసిన యుద్ధాల ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలో బెహ్‌రైన్‌లో 9వ యుద్ధంను గూర్చి ప్రస్తావించబడుచుండెను. ఈ యుద్ధాన్ని గూర్చిన మరిన్ని వివరాలు ఈ విధముగా ఉన్నాయి. హజ్రత్ ఆలా బినఃు హజ్‌రమీ రజి హుతమ్‌పై చేసిన యుద్ధంను గూర్చి ఈ విధముగా పొందుర్చబడింది. హజ్రత్ ఆలా రజి హజ్రత్ జారూద్ రజికు నీవు అబ్దుల్ ఖైస్ తెగవారిని తీసుకొని హుతమ్‌తో యుద్ధం చేయుటకు హజర్ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాలలో గుడారాలు వేయుమని సూచించారు. ఆపై హజ్రత్ ఆలా రజి కూడ తమ సైన్యాన్ని తీసుకొని హుతమ్‌తో యుద్ధం చేయుటకు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. దారైన్ ప్రజలు కాకుండా మిగిలిన అన్యారాధులందరు హుతమ్ వద్ద ఏకమయ్యారు. మరోవైపు ముసల్మానులందరు హజ్రత్ ఆలా బిన్ హజ్‌రమీ రజి వద్ద ఏకమయ్యారు. ఇరుపక్షాల వారు తమ తమ ఎదురుగా గుంతలను త్రవ్వుకున్నారు. వారు ప్రతిరోజు ఆయా గుంతలను దాటి శత్రువులపై దాడి చేసేవారు. రాత్రివేళ యుద్ధం ముగియగానే తిరిగి గుంతల వెనుకకు వచ్చేవారు. ఒక నెల పాటు ఈ విధముగానే యుద్ధం కొనసాగింది. ఈ మధ్యలోనే ఒక రాత్రి ముసల్మానులకు శత్రువుల గుడారాల నుండి పెద్ద పెద్దగా అరుపులు కేకలు వినిపించాయి. అప్పుడు హజ్రత్ ఆలా రజి ఎవరైన శత్రువుల వాస్తవ పరిస్థితిని గూర్చి తెలుసుకొని రాగలరా? అని అడిగారు. అందుకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజఫ్ రజి ఈ పని కోసం నేను వెళ్ళుతాను అని అనుమతి కోరి వెళ్ళారు. వారు తిరిగి వచ్చి మన శత్రువులు మత్తులో తూగి మతిస్థిమితం లేకుండా ఇష్టం వచ్చినట్లు అరుస్తున్నారు, కేకలు పెడుతున్నారు అని తెలిపారు.

వారి పరిస్థితిని గూర్చి తెలియగానే ముసల్మానులు వెంటనే శత్రువులపై దాడి చేశారు. వారి గుడారాలలోకి దూసుకవెళ్ళి వారిని హతమార్చుడం ప్రారంభించారు. ఈ క్రమంలో వారు తమ గుంతల వైపు పారిపోయారు. చాలా మంది ఆ గుంతలలో పడి చనిపోయారు. కొంత మంది ప్రాణాలతో బయటపడ్డారు. చాలా మంది భయాందోళనకు గురైనారు. కొందరు చనిపోయారు. మరి కొందరు పట్టుబడ్డారు. ముసల్మానులు వారి గుడారాలలో ఉన్నవాటినన్నింటిని ఆధీనంలోకి తీసుకున్నారు. పారిపోయిన వారు కేవలం కట్టు బట్టలతో మాత్రమే పారిపోయారు. కాని అబ్‌జర్ మాత్రం ప్రాణాలతో పారిపోయాడు. హుతమ్ మాత్రం అతని శరీరంలో ప్రాణమే లేదనంతగా భయాందోళనకు గురైనాడు. అతడు తన గుర్రం వైపు పరుగెత్తాడు. అప్పటికే ముసల్మానులు అన్యారాధుల మధ్యలోకి చేరిపోయారు. తాను స్పృహ తప్పిన స్థితిలోనే ముసల్మానుల మధ్యలో నుండి పారిపోయి తన గుర్రాన్ని ఎక్కబోయాడు. ఎక్కుతున్న సమయంలో అతడు గుర్రపు తొడుగులో కాలు పెట్టగానే అది తెగిపోయింది. ఇంతలోనే హజ్రత్ ఖైస్ బిన్ ఆసిం రజి అతని తలను నరికి నరకానికి పంపించాడు. అన్యారాధుల గుడారాలలో ఉన్న వాటినన్నింటిని ముసల్మానులు ఆధీన పర్చుకున్న తరువాతనే వారి గుంతల నుండి బయటికి వచ్చి పారిపోతున్న వారిని వెంబడించారు. హజ్రత్ ఖైస్ బిన్ ఆసిం రజి అబ్‌జర్ సమీపంనకు చేరుకున్నారు. కాని అబ్‌జర్ గుర్రం హజ్రత్ ఖైస్ రజి గారి గుర్రాని కంటే చాలా బలమైనది. అబ్‌జర్ ఎక్కడ తన చేతిలో నుండి తప్పించుకుంటాడో అనే ఆలోచనతో హజ్రత్ ఖైస్ రజి తన భర్చీని గుర్రం వెనుక భాగంపై విసిరారు. ఫలితముగా గుర్రానికి గాయమైంది. ఏది ఏమైనప్పటికి అబ్‌జర్ మాత్రం పారిపోయాడు. ఖైస్ రజి చేతికి చిక్కలేదు. మరొక కథనములో ఈ విధముగా ఉన్నది. హజ్రత్ ఖైస్ బిన్ ఆసీం రజి అబ్‌జర్ తలపై దాడి చేశారు. ఫలితముగా అతని శిరస్త్రావనం పగిలిపోయింది. ఆ తరువాత హజ్రత్ ఖైస్ రజి మరల దాడి చేయగా అబ్‌జర్ రక్త మడుగులో పడిపోయాడు. (తారీఖే తిబ్రి, సంపుటి, పుట 288-289, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)( అల్ కామిల్ ఫి త్తారీఖ్ సంపుటి 2, పుట 227, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2003)(కితాబుర్రదత్ లిల్ వఖ్ది, పుట 163, దారుల్ ఘర్బుల్ ఇస్లామీ 1990)

ఉదయం వేళ హజ్రత్ ఆలా రజి యుద్ధ సంపదను ముసల్మాను సైనికులలో పంచిపెట్టారు. యుద్ధంలో చాలా వీరత్వంను ప్రదర్శించిన సైనికులకు శత్రువు సైన్య నాయకుల విలువైన వస్త్రాలను బహుకరించారు. వారిలో హజ్రత్ అఫీఫ్ బిన్ ముంజిర్ రజి, హజ్రత్ ఖైస్ బిన్ ఆసిం రజి మరియు హజ్రత్ సుమామ బిన్ ఉసాల్ రజికు కూడ వస్త్రాలను బహుకరించారు. హజ్రత్ సుమామ రజి ఇచ్చినటు వంటి వస్త్రాలలో హుతమ్ కు చెందిన ఒక నల్లటి రంగుగల విలువైన అలంకరించబడిన చొక్కా గలదు. దానిని ధరించి హుతమ్ చాలా గర్వముగా, పొగరుతో నడిచేవాడు.

(తిబ్రి సంపుటి 2, పుట 289, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

ఈ యుద్ధ విజయంను గూర్చి శుభవార్తను హజ్రత్ అబూబకర్ రజికు పంపించడం జరిగింది. హజ్రత్ ఆలా రజి హజ్రత్ అబూబకర్ రజికు వ్రాసిన తమ లేఖలో గుంతలు త్రవ్వుకున్న వారి ఓటమి మరియు హుతమ్ యొక్క మరణవార్తను గూర్చి సమాచారాన్ని వ్రాసారు. హుతమ్‌ను జైద్ మరియు ముఅమ్మర్‌లు హత్య చేశారని కూడ పేర్కొన్నారు. అమ్మా బాఅద్! అల్లాహ్ తబారక్ తాలా మన శత్రువుల తెలివి తేటలను నాశనం చేశాడు. ఆ రోజు వారు త్రాగిన మధ్యం ద్వారా వారి శక్తిని నాశనం చేశాడు. మేము ఆ గుంతలను దాటి వారి గుడారాలలోకి వెళ్ళాము. అక్కడ వారు స్పృహలేకుండ పడి ఉన్నారు. కొంత మందిని తప్ప మిగిలిన వారందరిని మేము హత్య చేశాము. అల్లాహ్ తాలా హుతమ్‌ను కూడ తుదముట్టించాడు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 290-291, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

హజర్ మరియు దాని చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాలపై హజ్రత్ ఆలా రజి ఆధిపత్యంను సాధించారు. కాని చాలా మంది ఫారసీయులు నూతన ప్రభుత్వాన్ని వ్యతిరేకించసాగారు. పైగా వారు ప్రజలలో ఈ ప్రభుత్వం కొన్ని రోజులే నిలబడుతుంది. చూస్తుండగారు మదీనా ప్రభుత్వం ఒక్కసారిగా తల క్రిందులవుతుంది. మఫ్‌రూఖ్ షైబాని తన తెగవారైన తఘ్‌లిబ్ మరియు

నమిర్ వారిని తీసుకొని వస్తున్నాడు అని దుష్ప్రచారం చేసేవారు. హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తాలా అన్హుకు ఈ విషయాలు తెలియగానే హజ్రత్ ఆలా రజికు ఒక లేఖ వ్రాసారు. అందులో ఒకవేళ వారు చేస్తున్న ప్రచారం నిజమైనచో, షైబాన్ బిన్ సఅలబ తెగకు చెందిన నాయకుడు మఫ్రూఖ్ మీపై దాడి చేయుటకు సిద్ధముగా ఉన్నచో, వ్యతిరేకులు ఈ విషయాన్ని ప్రచారం చేస్తున్న అల్లరులు సృష్టిస్తున్నచో వారిని అంతమొందించుటకు ఒక సైన్యాన్ని పంపించుము. వారిని తుదముట్టించుము. వారి వెనుకాల ఉన్నటు వంటి తెగలవారికి మీతో యుద్ధమంటే వణుకు పుట్టునట్లుగా వారిని శిక్షించండి అని కూడ వ్రాసారు. (హజ్రత్ అబూబకర్ రజి ప్రభుత్వ లేఖలు. పుట 49, ఇదారహ్ ఇస్లామీయాత్ లాహోర్) ( తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 291, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

ధర్మభ్రష్టులు దారైన్‌లో ఏకమయ్యారు.

దీనిని గూర్చి కొంత మంది రచయితలు ఈ విధముగా వ్రాసారు: దారైన్ యుద్ధం హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో జరిగినట్లుగా పేర్కొనబడింది. కాని కొందరు మాత్రం ఈ యుద్ధం హజ్రత్ ఉమర్ రజి కాలంలో జరిగిందని పేర్కొన్నారు. మొత్తానికి ధర్మభ్రష్టులు ఇక్క ఏకమయ్యారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 285, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)(ఫుతూహుల్ బల్దాన్ పుట 117, మోఅస్ససతుల్ మ ఆఫ్ బెహ్రూత్ 1987)

దారైన్ ఫారీస్ సంయుక్త దేశాలలోని ఒక దీపము. ఇది బెహరైన్‌కు భిన్నముగా కొన్ని మైళ్ళ దూరంలోనే ఉన్నది. అక్కడ పూర్వము నుండి క్రైస్తవ కుటుంబాలే నివాసముంటున్నాయి. హజ్రత్ ఆలా రజి చేతిలో ఓటమిపాలైన తరువాత తమ ప్రాణాలను కాపాడుకుంటూ పారిపోయిన తిరుగుబాటులలో అధికులు పడవల ద్వారా దారైన్‌కు చేరుకున్నారు. వారి మిత్ర పక్షకులు మాత్రం తమ తమ తెగలవైపు వెనుదిరిగి పారిపోయారు. హజ్రత్ ఆలా బిన్ హజ్రమి రజి బికర్ బిన్ అవాయిల్ తెగలో ఇంకా ఇస్లాంపై స్థిరముగా ఉన్నవారికి మీరు ఆ తిరుగుబాటు దారులతో పోరాడండి అని ఆ లేఖలో వ్రాసారు. ఆపై హజ్రత్ ఉతైబా బిన్ నహ్హాస్ రజి మరియు హజ్రత్ ఆమిర్ బిన్ అబ్దుల్ అస్వద్ రజికు మీరు ఉన్నచోటనే ఉండండి. ప్రతి దారిలో ఎదురు పడిన ధర్మభ్రష్టులను ఎదుర్కొండి అని ఆదేశాలను జారి చేశారు. ఆ తరువాత వారు హజ్రత్ మిస్మఅ రజికు మీరు స్వయముగా ముందుకు వచ్చి ధర్మభ్రష్టులతో యుద్ధం చేయండి అని ఆదేశించారు. మరల వారు హజ్రత్ ఖస్ఫ తైమి రజికు మరియు హజ్రత్ ముస్నా బిన్ హారిస షైబాని రజికు కూడ మీరు ముందుకు వచ్చి ధర్మభ్రష్టులతో యుద్ధం చేయండి అని ఆదేశించారు. బెహ్రైన్‌లో ధర్మభ్రష్టత్వపు అలజడులను అంతమొందించుటలో హజ్రత్ ముస్నా బిన్ హారిస కీలక పాత్రను పోషించారు. వారు తమ సైన్యంతో హజ్రత్ ఆలా రజికు తోడు నిలిచారు. ఆ తరువాత వారు బెహ్రైన్ నుండి ఉత్తరం వైపు బయలు దేరినాడు. ఆ క్రమంలో వారు ఖతీఫ్ మరియు హజర్‌లను జయించారు. వారు తమ లక్ష్యసాధనలోనే నిమగ్నమైపోయారు. చివరికి వారు బెహ్రైన్‌లో ఉన్న ధర్మభ్రష్టులకు సహాయం అందిస్తున్న ఫారసీయుల సైన్యంపై మరియు వారి చిన్న చిన్న రాజులపై కూడ విజయాన్ని సాధించారు. ధర్మ భ్రష్టులతో పోరాడడం కోసం తమ ప్రాంతంలో ఇస్లాంలో స్థిరముగా ఉన్నటు వంటి వారిని సైన్యంలో కలుపుకొని హజ్రత్ ఆలా బిన్ హజ్రమి రజికు సహకరించారు. ఆ తరువాత సముద్ర అంచునుండి ఉత్తరం వైపు ప్రయాణాన్ని కొనసాగించారు. హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ముస్నా బిన్ హారిసా షైబాని రజిను గూర్చి అడిగి తెలుసుకోగా, హజ్రత్ ఖైస్ బిన్ ఆసిం రజి వారిని గూర్చి వారు సుపరిచితులని, స్వజాతికి చెందినవారని, చాలా ఉత్తమ స్వభావం గలవారిని తెలిపారు. వారే ముస్నా బిన్ హారిసా షైబాని . మొత్తానికి హజ్రత్ ముస్నా బిన్ హారిస షైబాని రజి ధర్మభ్రష్టులను అడ్డుకోవడానికి దారులలో గస్తీలను నిర్వహించారు. ధర్మభ్రష్టులలో కొందరు ప్రాయశ్చిత్తం చేసుకొని మరల ఇస్లాంను స్వీకరించగా వారిని స్వీకరించారు. కొందరు మాత్రం ప్రాయశ్చిత్తం చేసుకోవడానికి నిరాకరించారు. భ్రష్టత్వంపైనే నిలకడగా ఉన్నారు. కావున వారిని వారి ప్రదేశాలకు వెళ్ళకుండా అడ్డుకున్నారు. ఆ కారణం చేత వారు ఎక్కడి నుండి వచ్చారో తిరిగి అక్కడికే వెళ్ళిపోయారు. అలా వారు కూడ పడవల ద్వారా దారైన్‌కు చేరుకున్నారు. ఈ విధముగా అల్లాహ్ తాలా ధర్మభ్రష్టులందరిని ఒకచోట ఏకం చేశాడు. హజ్రత్ ఆలా రజి అన్యారాధుల మధ్య ఉండగానే వారు బికర్ బిన్ అవాయిల్ తెగవారికి వ్రాసిన లేఖకు సమాధానం కూడ వచ్చింది. అక్కడి ప్రజలు అల్లాహ్ ఆదేశాలను శిరస వహిస్తారని, అతని ధర్మానికి సహకరిస్తారని అంగీకరించినట్లుగా తెలిసింది. అప్పుడు హజ్రత్ ఆలా రజి తన ఆకాంక్ష నెరవేరిందని భావించారు. అనగా వారు ముసల్మానులుగానే కొనసాగుతారని ఇకపై ఎన్నడు తిరుగుబాటు చేయరని, యుద్ధానికి పాటుపడమని అంగీకరించారు. ఇక వారు అక్కడి నుండి ముందుకు వెళ్ళిన కూడ బెహ్రైన్ మరల ఎలాంటి ఆగడాలు చోటు చేసుకోవనే నమ్మకం వారికి కలిగింది. కావున వారు రజి ముస్లిం సైన్యాన్ని తీసుకొని దారైన్ వైపు బయలు దేరారు. వారిని వెంటబెట్టుకొని దారైన్‌కు వెళ్ళారు.

ఇప్పుడు ఇక్కడ ప్రస్తావించబడు ఘటన వివరాలను వారు పేర్కొన్న విధానంలో అనగా వారు సముద్రాన్ని దాటిన విధానంను చూసినచో సామాన్యముగా నమ్మలేరు. కాని వారు పేర్కొన్న దానిలో కొంతైన నిజం ఉండవచ్చును. మరి కొంతభాగం గొప్పలుగా చెప్పుకోవచ్చును. మొత్తానికి ఇందులో నిజం ఉన్నట్లైయితే అది ఎంత వరకు ఉన్నది? అనే విషయాన్ని నేను చివరిలో తెల్పుతాను. మొత్తానికి ఇక్కడ ఈ విధముగా పేర్కొనబడింది. సముద్రను దాటి ఆ ద్వీపం వరకు చేరుకోవడానికి ముసల్మానుల వద్ద పడవలు లేకుండెను. ఈ పరిస్థితిని చూసి హజ్రత్ ఆలా బిన్ హజ్రమీ రజినిలబడ్డారు. ప్రజలను ఏకం చేశారు. వారి ముందు ఉపన్యసించారు. ఆ ఉపన్యసంలో ఈ అంశాలు గలవు. అల్లాహ్ మీ కొరకు షైతాన్ బృందాలను ఏకం చేశాడు. ఆపై యుద్ధాన్ని సముద్రంలోకి తోశాడు. అతడు ముందుగా భూమండలంపై మీకు సంకేతాలను చూపించాడు. తద్వారా ఆయా సంకేతాలను ఆధారం చేసుకొని మీరు సముద్రం నుండి కూడ గుణపాఠం నేర్చుకోవాలనుకున్నాడు. కావున మీరు మీ శత్రువుల వైపు నడవండి. సముద్రాన్ని చీల్చుతూ వారి వైపు వెళ్ళండి. ఎందుకనగా అల్లాహ్ తాలా వారిని మీకోసం అక్కడ ఏకం చేశాడు.

అందుకు వారందరు కూడ దేవుని ప్రమాణం! మేము అలాగే నడుచుకుంటాము అని, దహ్నా లోతట్టు ప్రాంతంలో అద్భుతాన్ని చూసిన తరువాత మాకు ప్రాణాలు ఉన్నంత వరకు మేము వారికి భయపడము అని అన్నారు. తిబ్రిలో ఈ కథనము లిఖించబడి యున్నది. ఆ అద్భుతాలను గూర్చి ముందే ప్రస్తావించడం జరిగింది. అనగా ముసల్మానుల యొక్క పారిపోయిన ఒంటెలు తిరిగి వచ్చాయి. నీటి చెలిమలు కూడ బయటికివచ్చాయి. ఈ అద్భుతాలను గూర్చి వారు సాక్ష్యాన్ని కూడ ఇచ్చారు. ఆ అద్భుతాలను మేము చూశాము. కావున సముద్రంపై నడిచే అద్భుతాన్ని కూడ మేము చూస్తాము. హజ్రత్ ఆలా రజి మరియు ముసల్మానులందరు ఆ ప్రాంతం నుండి నడుస్తూ సముద్రపు అంచుకు చేరుకున్నారు. హజ్రత్ ఆలా రజి మరియు వారి రజి మిత్రులు దేవునితో దుఆలు చేస్తూ నడిచారు. " **యా అర్‌హముర్రాహిమీన్ యా కరీము యా హలీము యా అహదు యా సమదు యా హయ్యూ యా ముహ్‌యియల్ మౌతి యా హయ్యూ యా ఖయ్యూమ్ లా ఇలాహ ఇల్లా అంత యా రబ్బనా అనగా ఓ దయామయుడా! ఓఅందరి కంటే ఎక్కువగా కరుణించువాడా!, ఓ కరుణా ప్రపూర్ణుడా!, ఓ మహోన్నతుడా!, ఓ ఏకేశ్వరుడా!, ఓ అద్వితీయుడా!, ఓ సజీవుడా!, ఇతరులకు జీవం పోయువాడా!, ఓ స్థిరత్వంను గలవాడా! ఇతరులకు స్థిరత్వంను ప్రసాదించువాడా!, ఓ మా సంరక్షకుడా!, నీవు తప్ప మరెవరు కూడ ఆరాధ్యనకు అర్హులు కారు.** "

మొత్తానికి ఇలా తెల్పడం జరుగుతుంది. హజ్రత్ ఆలా రజి తన సైన్యాన్ని ఈ దుఆను పఠిస్తూ సముద్రంలోకి మీ ఒంటెలు లేదా గుర్రాలతో దూకండి అని ఆదేశించారు. కావున ముసల్మానులు కూడ తమ సైన్యాధ్యక్షుడు హజ్రత్ ఆలా బిన్ హజ్రమి రజిను అనుసరిస్తూ వారి వెనకాల తమ గుర్రాలు, గాడిదలు, ఒంటెలు, కంచర గాడిదలపై కూర్చొని సముద్రంలోకి ప్రవేశించారు. ఆ తరువాత దేవుని మహత్యం చూడండి. ఆ సముద్రాన్ని ఎలాంటి నష్టం లేకుండా దాటారు. సున్నితమైన ఇసుకపై నీళ్ళు చల్లి దానిపై ప్రయాణించినచో ఎలా ఉండునో అలా ఉన్నట్లుగా అనిపించింది. ఒంటెల కాళ్ళు కూడ తడవలేదు. సముద్ర ప్రయాణంలో ముసల్మానుల ఏ వస్తువు కూడ జారిపోలేదు. కేవలం ఒక చిన్నపాటి మూట పడిపోయినట్లుగా పేర్కొనడం జరిగింది. దానిని కూడ హజ్రత్ ఆలా రజి వెతికి తీసుకవచ్చినట్లుగా పేర్కొనడం జరిగింది. మొత్తానికి సముద్రం అంచు నుండి దారయైన్ వరకు చేరుటకు పడవల ద్వారా ఒకపగలు, ఒక రాత్రి పడుతుందని చెప్పుకుంటారు. కాని ఈ బృందం మాత్రం ఒకే రోజులోని చాల తక్కువ సమయంలోనే ఆ ప్రయాణించినట్లుగా చెప్పడం జరిగింది. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 289, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)(సయ్యదినా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారశైలి, అలీ ముహమ్మద్ సెలాబి, పుట 344-345, మక్తబల్ ఫుర్ఖాన్ జిల్ ముజఫర్ ఘడ్ పాకిస్తాన్) ( హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ముహమ్మద్ హుస్సైన్ హైకల్ పుట 241-242, ఇస్లామీ కుతుబ్ ఖాన

లాహోర్)

తారీఖే తిబ్రీలో ఈ విధమైన వివరణ గలదు. కాని నేటి కాలపు విశ్లేషకులు మాత్రం సముద్రాన్ని దాటిపోయే ఈ ఘటనను గూర్చి ఆ సమయంలో బహుశా ఆటు వచ్చి ఉండవచ్చును. అదే విధముగా కథనములో కూడ కల్పితం ఉండవచ్చును. బహుశా ముసల్మానులకు అక్కడి ప్రాంతీయ ప్రజల నుండి పడవలు లభించవచ్చును. వాటిపై వారు ప్రయాణం చేసి సముద్రాన్ని దాటి ఉండవచ్చును. కాని కథనములో ఎక్కడ కూడ ఈ వివరణకు చెందిన ప్రస్తావన లేదు. అనేక మంది ఈ కథనాన్ని పొందుపర్చినారు. వారందరు సముద్రాన్ని దాటినట్లుగానే పేర్కొన్నారు. కాని ముసల్మానులు దారైన్ చేరుకున్నారనడంలో ఎలాంటి అనుమానం లేదు. (హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్ ఉర్దూ అనువాదం పుట 242, ఇస్లామీ కుతుబ్ ఖాన లాహోర్) కాని వారు ఏ విధముగా చేరుకున్నారు అనేది మాత్రం అల్లాహ్కు మాత్రమే తెలిసి ఉంటుంది. ఇక అద్భుతాల విషయానికి వచ్చినచో హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు తమ ఒక విశ్లేషణలో హజ్రత్ మూసా అలైహిస్సలాం గారి ఘటనను గూర్చి తెలియపరుస్తూ ఒక ప్రాథమిక అంశాన్ని పేర్కొన్నారు. హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజి హజ్రత్ మూసా అలైహిస్సలాం ప్రస్థానం చేయుచున్న సమయంలో సముద్రం చీలిపోవు ఘటనను గూర్చి విశ్లేషిస్తూ ఈ విధముగా పేర్కొన్నారు. ఖుర్ఆన్ షరీఫ్లో కూడ ఈ విషయం గలదు. మరల వారు ఇలా తెలిపారు: ఖుర్ఆన్ కరీం తెల్పిన ప్రకారంగా చూసినచో ఆ రోజు జరిగిన ఘటన ఈ విధముగా ఉన్నదని చెప్పవచ్చును. బనీ ఇస్రాయీల్ సంతతి వారు పవిత్రమైన స్థలం కోసం వెళ్ళుచున్నారు. ఈ క్రమంలోనే వెనుక నుండి ఫిర్ఔన్ సైన్యం వారిని వెంబడించింది. వారిని చూసి బనీ ఇస్రాయీల్ ప్రజలు భయపడి పోయారు. అంతేగాకా పట్టుబడిపోయామని భావించుకోసాగారు. కాని అల్లాహ్ తాలా హజ్రత్ మూసా అలైహిస్సలాం ద్వారా వారికి ధైర్యాన్ని ఇచ్చాడు. ఆపై హజ్రత్ మూసాతో ఇలా అన్నాడు. ఓ మూసా! నీ చేతికర్రతో సముద్రాన్ని కొట్టుము. ఫలితముగా సముద్రంలో ఒక దారి ఏర్పడింది. వారందరు ఆ దారి గుండా ప్రయాణిస్తున్నారు. ఆ దారికి రెండు వైపుల నీళ్ళు ఉన్నాయి. అవి ఇసుక దిబ్బల వలే ఎత్తుగా ఉన్నాయి. ఫిర్ఔన్ సైన్యం వారిని వెంబడించింది కాని అప్పటికే వారు క్షేమముగా సముద్రాన్ని దాటి వెళ్ళారు. ఆ సముద్రపు నీరు తిరిగి వచ్చింది. అప్పుడు ఫిర్ఔన్ సైన్యం మునిగిపోయింది. మరల వారు ఇలా వ్రాసారు: ఈ ఘటనను అర్థం చేసుకోవడానికి ఇక్కడ గుర్తుంచు కోవలసిన విషయమేమనగా, ఖుర్ఆన్ కరీం బోధనల ప్రకారం మహత్యము లన్నియు అల్లాహ్ వైపు నుండే వెలువడుతాయి. వాటిలో మానవ ప్రమేయం ఏ మాత్రం ఉండదు. కావున హజ్రత్ మూసా (అ) తన చేతికర్రతో సముద్రాని కొట్టడం ఒక సంకేతం మాత్రమే. అంతేగాని హజ్రత్ మూసా (అ) చేతి కర్ర కు సముద్రం వెనుకకు పోవడంలో ఎలాంటి ప్రమేయం లేదు.

సముద్రం వెనుకకు పోవడంలో ఈ కర్రయొక్క పాత్ర ఏమియు లేదు. అదే విధముగా మరొక గుర్తుంచుకోవలసిన విషయమేనగా, సముద్రం రెండుగా చీలిపోయినట్లు అందులో నుండి హజ్రత్ మూసా అలైహిస్సలాం వెళ్ళినట్లుగా ఖుర్ఆన్ కరీంలో పేర్కొనలేదు. ఒక విధముగా చెప్పదలచినచో ఖుర్ఆన్ కరీం ఈ ఘటనను గూర్చి రెండు పదాలను ఉపయోగించింది. ఒకటి ఫరఖ మరొకటి ఇన్ఫకఖ వీటి అర్థాలు వేరుకావడం. కావున ఈ అర్థాల దృష్ట్యా చూసినచో తెలియు వాస్తవమేమనగా, బనీఇస్రాయీల్ ప్రజలు వెళ్ళుచున్నప్పుడు సముద్రం కుంచించుక పోయింది. అనగా అంచు నుండి వెనుకకు జరిగింది. ఇసుక దిబ్బల మార్గం ద్వారా వారు వెళ్ళిపోయారు. సముద్రపు అంచులలో ఇలా జరుగుతూనే ఉంటుంది.

నెపోలియన్ల జీవితాలలో ఈ విధముగా లిఖించబడి యున్నది. వారు ఈజిప్ట్పై దాడి చేయుటకు వచ్చినప్పుడు సముద్రపు అంచు న ఆటుపోటులు జరుగుతున్న సమయంలో వారు కూడ ఎర్ర సముద్రాన్ని దాటి ఈజిప్ట్కు చేరుకున్నారు. ఆ వారు ప్రయాణిస్తున్నప్పుడు పోటు వచ్చింది. కావున వారు అతి కష్టం మీద ప్రాణాలతో బయట పడ్డారు. ఈ ఘటనలో మహత్యమేమనగా, అనగా హజ్రత్ మూసా అలైహిస్సలాం గారి ఘటనలో అద్భుతమేమనగా, అల్లాహ్ తాలా బనీ ఇస్రాయీల్ ప్రజలను సముద్రం ఆటుకు గురి అవుతున్న సమయానికి అనగా సముద్రం వెనుకకు వెళ్ళిన సమయంలో సముద్రం వద్దకు తీసుకవచ్చాడు. హజ్రత్ మూసా (అ) తమ చేతి కర్రతో కొట్టడంతోనే సముద్రపు నీరు వెనుకకు వెళ్ళిపోయింది. కాని ఫిర్ఔన్ సైన్యం వారిని వెంబడించు క్రమంలో సముద్రంలోకి ప్రవేశించినప్పుడు అసాధారణమైన ఆటంకాలు వారికి ఎదురైనాయి. వారి సైన్యం చాలా నెమ్మదిగా బనీ ఇస్రాయీల్ ప్రజలను వెంబడించింది. వారు సముద్రంలో ఉండగానే పోటు వచ్చింది. అనగా సముద్రం ముందుకు వచ్చింది. అలా శత్రువులు మునిగిపోయారు. ..... సముద్రంలో ఆటుపోట్లు వస్తూ పోతూ ఉంటాయి. కొన్ని సార్లు సముద్రం చాలా సమయం వరకు చాలా దూరం వెనుకకు వెళ్ళిపోతుంది. ఆ తరువాత కొన్ని సార్లు చాలా దూరం ముందుకు అనగా సముద్రపు అంచును దాటి భూమిపైకి కూడ వస్తుంది.

సముద్రం చీలిపోవడం అనగా ఈ ఆటుపోట్లతో కూడిన స్థితియే. హజ్రత్ మూసా అలైహిస్సలాం సముద్రం వెనుకకు వెళ్ళిన సమయంలో సముద్రపు అంచు నుండి వెళ్ళిపోయారు. ఆ తరువాత ఫిర్ఔన్ అక్కడికి చేరుకున్నాడు. హజ్రత్ మూసా (అ) బయలుదేరినా ఒకరోజు తరువాత ఆలస్యంగా ఫిర్ఔన్ బయలుదేరినా కూడ చాలా వేగంగా సముద్రం వరకు చేరుకున్నాడు. కాని అప్పటికే హజ్రత్ మూసా అలైహిస్సలాం సముద్రపు అంచున ఉన్నటు వంటి ఇసుక దిబ్బల మార్గం ద్వారా సముద్రాన్ని దాటి వేస్తున్నారు. ఫిర్ఔన్ వారు సముద్రాన్ని దాటుచుండగా ఆశ్చర్యంతో చూస్తూనే ఉన్నాడు. ఆ తరువాత త్వరత్వరగా తమ సైన్యపు రథాలను సముద్రంలోకి పరుగెత్తించాడు. సముద్రపు ఇసుక తడిగా ఉండడం వలన రథాలకు ఇబ్బంది ఏర్పడింది. అవి వేగంగా ప్రయాణించలేక పోయాయి పైగా అవి ఆ ఇసుకలో ఇరుక్కపోయాయి. వాటిని నెమ్మది నెమ్మదిగా నడిపిస్తూ ప్రయాణించు సమయానికి సముద్రం ఒక్కసారిగా ముందుకు రావడం ప్రారంభమైనది. ఆ తరుణంలో అతడు ముందుకు వెళ్ళలేని పరిస్థితి, వెనుకకు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. ఈ కారణంగా వారు సముద్రం మధ్యలోకి వచ్చినట్లు అయింది. ఆ సమయంలో అతని అనేక మంది సైనికులు సముద్రంలోమునిగి చనిపోయారు. సముద్రపు నీరు అంచుకు వస్తుంది కావున అంచుకు వస్తున్న నీటితో వారి శవాలను కూడ సముద్రపు ఒడ్డుకు కొట్టుకవచ్చాయి.

(తఫ్సీరే కబీర్, సంపుటి 1, పుట 419-422)

మొత్తానికి ముసల్మానులు ఏదో ఒక విధముగా దారైన్కు చేరుకున్నారు. నేను ముందుగా తెల్పినట్లుగా ఇలాగే ఆటుపోటు సందర్భమై ఉండవచ్చును.

దారైన్ చేరుకున్న తరువాత అక్కడ ముసల్మానులు మరియు ధర్మభ్రష్టుల మధ్య చాలా భీకరమైన యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో వారందరు అనగా తిరుగుబాటు దారులందరు హతమైయ్యారు. చివరికి వారి సమాచారం చేరవేయడానికి కూడ ఒక్కడుకూడ మిగలలేదు. ముసల్మానులు వారి కుటుంబ సభ్యులను బానిసలుగా పట్టుకున్నారు. వారి ధనమును ఆధీనం చేసుకున్నారు. ప్రతి గుర్రపు సైనికుడికి 6వేల దిర్హములను కేటాయించగా, సామాన్య సైనికుడికి 2 వేల దిర్హములను కేటాయించారు. ముసల్మానులకు సముద్రపు మార్గం ద్వారా వారి వద్దకు చేరుకోవడానికి వారితో యుద్ధం చేయడానికి ఒక రోజు పూర్తిగా పట్టింది. ఆ యుద్ధాన్ని ముగించుకొని వారు మరల తిరిగి వచ్చారు.

హజ్రత్ సుమామ బిన్ ఉసాల్ రజి గారి వీరమరణపు ఘటనను గూర్చి ఈ విధముగా లిఖించబడింది. హజ్రత్ ఆలా బిన్ హజ్రమి రజి సైనికులందరిని వెనుకకు తీసుకవచ్చారు. కాని ఎవరైతే ఆ ప్రాంతంలోనే ఉండాలనుకున్నారో వారిని అక్కడే వదిలి వచ్చారు. హజ్రత్ సుమామ బిన్ ఉసాల్ రజి కూడ తిరిగి వచ్చిన వారిలో ఒకరు. అబ్దుల్లాహ్ బిన్ హజఫ్ రజి ఇలా తెలిపారు. మేము బనూ ఖైస్ బిన్ సఅలబకు చెందిన ఒక నీటి చెలిమ వద్ద ఉన్నాము. ఆ తెగవారి దృష్టి హజ్రద్ సుమామ రజిపై పడింది. హుతమ్ చొక్కాను హజ్రత్ సుమామ రజి ధరించడాన్ని వారు చూశారు. హుతమ్ హతమార్చబడిన తరువాత యుద్ధ సంపదలో భాగంగా ఈ చొక్కాను హజ్రత్ సుమామ రజికు ఇవ్వడం జరిగింది. వారు అనగా ఆ తెగవారు ఒక వ్యక్తిని సమాచారం తెలుసు కోవడానికి పంపించి ఈ చొక్కాను నీకు ఎవరు ఇచ్చారు? అదే విధముగా హుతమ్ను నీవు హత్యచేశావా? (హుతమ్ వారి నాయకుడు) మరొకరు హత్య చేశారా? అని అడిగి తెలుసుకొని రమ్మన్నారు. ఆ వ్యక్తి వచ్చి హజ్రత్ సుమామ రజిను ఆ చొక్క గురించి అడిగాడు. అందుకు వారు ఇది నాకు యుద్ధ సంపదలో భాగంగా వచ్చింది అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ వ్యక్తి అలాగైనచో నీవే హుతమ్ను హత్య చేశావా? అని అడిగాడు. అందుకు హజ్రత్ సుమామ రజి నేను హత్య చేయలేదు, కాని నాకు హత్య చేయాలనే కోరిక ఉండేది అని సమాధానం ఇచ్చారు. అతడు మరల ఈ చొక్కా నీకు ఎవరు ఇచ్చారు? అని అడిగాడు. అందుకు హజ్రత్ సుమామ రజి ఈ ప్రశ్నకు నేను ముందుగానే నీకు సమాధానంను ఇచ్చాను కదా! ఇది యుద్ధ సంపదలో భాగంగా నాకు వచ్చింది అని సమాధానం ఇచ్చారు. ఆ వ్యక్తి వెళ్ళి తన తెగవారికి ఆ వివరాలను వినిపించాడు. వారందరు హజ్రత్ సుమామ రజి వద్దకు చేరుకున్నారు. వారిని ముట్టడి చేశారు. నీవు హుతమ్ను హత్య చేశావు

కదా? అని అడిగారు. అందుకు హజ్రత్ సుమామ రజి మీరు అబద్ధం పలుకుచున్నారు. నేను అతనిని హత్య చేయలేదు, పైగా ఈ చొక్కా అతని శరీరంపై లేదు. ఇది అతని గుర్రంలో లేదా అతని సామాగ్రిలో ఉండవచ్చును అని సమాధానం ఇచ్చారు. అందుకు వారు లేదు నీవే అబద్ధం ఆడుచున్నావు అని అంటూ హజ్రత్ సుమామ రజిను హత్య చేశారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 289-290, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

10వ యుద్ధం: ధర్మభ్రష్టులతో ఈ యుద్ధం చేయడం కొరకు హజ్రత్ సువైద్ బిన్ ముఖ్రిన్ రజిను పంపించడం జరిగింది. హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు గారు ఒక పతాకంను హజ్రత్ సువైద్ బిన్ ముఖ్రిన్ రజికు ఇవ్వడం జరిగింది. ఆపై వారిని యమన్‌లోని తిహామ ప్రాంతానికి వెళ్ళమని ఆదేశించడం జరిగింది. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 257, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

డిక్షనరి ప్రకారం తిహామ అనగా తీవ్రమైన వేడిగల ప్రాంతం. మరియు గాలి లేని ప్రదేశం అని అర్థం. అదే విధముగా మరొక అర్థంను చూసినచో ఏటవాలు ప్రాంతం అని కూడ గలదు. (లిసానుల్ అరబి, తిహం అనే పదం)

యమన్‌కు పశ్చిమాన మరియు దక్షిణాన ఖుల్జూమ్ సముద్రపు అంచున ఒక భూభాగము గలదు. ఈ ప్రాంతాన్నే తిహామ అని పిలుస్తారు. ఈ భూభాగంలో చాలా లోయలు ఉన్నాయి కాని పర్వతాల పరంపర కూడ ఉన్నది. తిహామకు ఉత్తర దిక్కున ఉన్న సరిహద్దు మక్కాకు అనుకోని ఉంటుంది. దక్షిణ దిక్కున ఉన్న సరిహద్దు యమామ రాజ్యంలోని సన్ఆ నుండి సుమారు 350 మైళ్ళ దూరంలో ముగుస్తుంది.

తిహామ యమన్ రాజ్యపు ఒక జిల్లా. ఈ జిల్లాలో చాలా గ్రామాలు, నగరాలు ఉన్నాయి. (హజ్రత్ అబూబకర్ రజి ప్రభుత్వ లేఖలు, పుట 40-41 ఇదార ఇస్లామీయత్ లాహోర్)

ఇది తిహామ నగరపు సంక్షిప్త పరిచయం.

హజ్రత్ సువైద్ బిన్ ముఖ్రిన్ రజి గారి పరిచయంను చూసినచో హజ్రత్ సువైద్ రజి గారి తండ్రి పేరు ముఖ్రిన్ బిన్ ఆఇజ్ కాగా, వారు ముజైన తెగకు చెందిన వారు. వారి బిరుదు అబూ అద్ది. అబూ అమర్‌కూడ వారి బిరుదుయే. హిజ్రి 5వ సంవత్సరంలో వారు ఇస్లాంను స్వీకరించారు. వారు ఖందఖ్ యుద్ధంలో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొన్నారు. ఆ తరువాత మిగిలిన యుద్ధాలన్నింటిలో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నే కలిసి పోరాడినారు. వీరు రజి హజ్రత్ నుఅమాన్ బిన్ ముఖ్రిన్ రజిగారి సోదరుడు. నుఅమాన్ రజి గారు ఈరాన్ యుద్ధాలలో చాలా కీలక పాత్రను పోషించారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 600, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2008)( త్బఖాతుల్ కుబ్రా సంపుటి 6, పుట 97, సంపుటి 1, పుట 222, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

చారిత్రక గ్రంథాలలో హజ్రత్ సువైద్ రజి తిహామా బయలుదేరడం, అక్కడ వారు ధర్మభ్రష్టులతో యుద్ధం చేయడం వంటి వాటి వివరాలు వివరంగా లభించలేదు. కాని తిహామా ప్రాంతంలో ధర్మభ్రష్టులు, తిరుగుబాటు దారులు చేసిన అల్లరులను గూర్చి ఈ విధముగా గలవు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 10వ సంవత్సరంలో హజ్జతుల్ విదా తరువాత యమన్ దేశంలో జకాత్ సేకరులను నియమించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యమన్ దేశాన్ని 7 భాగాలుగా విభజించారు. తిహామా భాగానికి తాహిర్ బిన్ అబూ హాలాను సేకరులుగా నియమించారు.

తిహామాలో అరబ్‌కు చెందిన నిమ్న జాతులే గాకుండా రెండు గొప్ప మరియు ప్రధానమైన తెగలు ఉన్నాయి. అవి ఒకటి అగ్ రెండవది అష్అర్.

(హజ్రత్ అబూబకర్ రజి ప్రభుత్వ లేఖలు, పుట 41, ఇదార ఇస్లామీయాత్ లాహోర్)

తారీఖ్ తిబ్రిలో ఈ విధముగా లిఖించబడింది. ముందుగా హజ్రత్ అత్తాబ్ బిన్ ఉసయ్యద్ రజి మరియు హజ్రత్ ఉస్మాన్ బిన్ అబుల్ ఆస్ రజిలు తమ ప్రాంతంలో ధర్మభ్రష్టులు ముసల్మానులపై దాడులు చేస్తున్నారని వ్రాసారు.

ధర్మభ్రష్టులు కేవలం ఇస్లాంను మాత్రమే వీడలేదు. గతంలో తెల్పినట్లుగా వీరు ముసల్మానులపై దాడులకు కూడ పాల్పడ్డారు. ఇక్కడ కూడ ఇదే పరిస్థితి నెలకొన్నది. హజ్రత్ అత్తాబ్ రజి తమ సోదరుడైన హజ్రత్ ఖాలిద్ బిన్ ఉసయ్యద్ రజిను తిహామా ప్రాంతపు తిరుగుబాటు దారులను అణిచివేయడానికి పంపించారు. అక్కడ బనూ ముద్‌లిజ్ తెగకు చెందిన పెద్ద సైన్యం మరియు ఖుజాఅ, కినాన తెగలకు చెందిన అనేక కుటుంబీకులు బనూ ముద్‌లిజ్ తెగకు చెందిన బనూ షనూఖ్ వంశీయులపై జున్‌దుబ్ బిన్ సుల్మా నాయకత్వంలో ధర్మభ్రష్టత్వంను అవలంభించి యుద్ధం కోసం ఏకమైయ్యారు. ఇరుపక్షాల వారి మధ్య భీకర యుద్ధం జరిగింది. హజ్రత్ ఖాలిద్ బిన్ ఉసయ్యద్ రజి వారిని ఓడించారు. వారిని చెల్లాచెదురు చేశారు. అనేక మందిని హత్య చేశారు. వారిలో బనూ షనూఖ్ కు చెందిన ప్రజలే ఎక్కువగా చనిపోయారు. ఈ ఘటన తరువాత వారి సంఖ్య చాలా తగ్గిపోయింది. ఈ ఘటన హజ్రత్ అత్తాబ్ రజి ప్రాంతంలో ధర్మభ్రష్టుల అల్లరులు లేకుండా చేసింది. మరోవైపు జున్‌దుబ్ అక్కడి నుండి పారిపోయాడు. ఆ తరువాత కొంత సమయం తరువాత అతడు ఇస్లాంను స్వీకరించాడు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 294 ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)( అల్ కామిల్ ఫిత్తారీఖ్ సంపుటి 2, పుట 230, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్)

మరొక కథనములో ఈ విధముగా గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత అందరి కంటే ముందుగా అగ్ మరియు అష్అర్ తెగలవారే ధర్మభ్రష్టత్వంను అవలంభించారు. ఇందుకు చెందిన వివరాలు ఇలా గలవు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమ పదించిన విషయం ఆయా తెగల వారికి తెలియగానే వారితో అనుబంధం కల్గియున్న అనేక తెగలవారు ఒకచోట ఏకమయ్యారు. వారితో ఖజమ్ తెగ వారు కూడ కలిసారు. వారందరు సముద్రపు అంచున ఉన్నటువంటి అఅలాబ్ ప్రాంతంలో గుడరాలు వేసుకున్నారు. వీరితో పాటు నాయకుడు లేని సైన్యాలు కూడ వచ్చి చేరాయి. అఅలాబ్ అనే ప్రాంతం కూడ మక్కా యొక్క సముద్రపు అంచున మరియు అగ్ తెగ వారి మధ్యలో ఉన్నటు వంటి ప్రదేశం. హజ్రత్ తాహిర్ బిన్ అబూ హాలా రజి హజ్రత్ అబూబకర్ రజికు ఈ సమాచారంను అందించారు. ఆపై స్వయముగా వారితో యుద్ధం చేయడానికి భయలు దేరినారు. హజ్రత్ తాహిర్ రజితోపాటు మస్రూఖ్ అక్కి మరియు అగ్ తెగకు చెందిన వారిలో ధర్మభ్రష్టత్వంను ఎంచుకోని వారు కూడ ఉన్నారు. వారందరు కలిసి అఅలాబ్ ప్రాంతంలో ఉన్నటు వంటి శత్రువుల వద్దకు చేరుకున్నారు. చాలా భీకరమైన యుద్ధం జరిగింది. అల్లాహ్ తాలా శత్రువులకు పరాజయాన్ని కల్పించాడు. ముసల్మానులు వారిని హతమార్చారు. అన్ని మార్గాలలో మృతుల శవాల నుండి దర్వాసన వచ్చేది. ముసల్మానులకు ఒక గొప్ప విజయం లభించింది.

తిహామాలో ధర్మభ్రష్టత్వంను గూర్చి విషయాలను తెల్పుచూ ఒక రచయిత ఇలా పేర్కొన్నాడు. తిహామాలోని ధర్మభ్రష్టులను అణిచివేయడంలో అందరి కన్న ముందు తాహిర్ బిన్ అబూ హాల ఉన్నారు. వీరిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తిహామాలో జకాత్‌సేకరులుగా నియమించారు. ఈ తిహామా అగ్ మరియు అష్అరీయ తెగలకు చెందిన ప్రాంతం. మరల అబూబకర్ రజి ఉక్కాషా బిన్ సౌర్‌ను తిహామాలో ఉండమని ఆదేశాలు పంపారు. హజ్రత్ ఉక్కాషా రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన సమయంలో హజర్ మౌత్ కాకుండా సకాసిక్ మరియు సకూన్ అనే రెండు ప్రాంతాలకు జకాత్ సేకరులుగా నియమించబడ్డారు. బజీల తెగ వద్దకు హజ్రత్ అబూబకర్ రజి జరీర బిన్ అబ్దుల్లాహ్ బజిలీ రజిను తిరిగి పంపుచూ వారు తమ జాతి ప్రజలను ఇస్లాంపై స్థిరముగా ఉండడానికి మరియు అక్కడ ఉన్నటు వంటి ముసల్మానులను తీసుకొని ఇస్లాంను వీడిన వారితో యుద్ధం చేయమని ఆదేశించారు. ఆ తరువాత ఖస్అమ తెగ వద్దకు చేరుకున్నారు. ఆ తెగకు చెందిన ధర్మభ్రష్టులతో యుద్ధం చేశారు. జరీర తన యుద్ధం కోసం బయలు దేరినాడు. సిద్దీఖే అక్బర్ రజియల్లాహ్ తాలా అన్హు చేసిన ఆదేశాన్ని ఆచరించారు. కొంత మంది తప్ప మిగిలిన వారెవ్వరు కూడ వారితో యుద్ధం చేయడానికి ముందుకు రాలేదు. యుద్ధానికి వచ్చినవారిని వారు రజి మట్టు పెట్టారు. ప్రాణాలతో ఉన్నవారిని చెల్లా చెదురు చేశారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 294-295, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)(అల్ కామిల్ ఫిత్తారీఖ్, సంపుటి 2, పుట 230, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ ) ( సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహార శైలి డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి పుట 303, మక్తబల్ ఫుర్ఖాన్ ముజఫర్ ఘడ్, పాకిస్తాన్)( ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 263)

యుద్ధాల ప్రస్తావన కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్ 11వ యుద్ధంను గూర్చి తరువాత ప్రస్తావించబడును.

ఇప్పుడు నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావన చేయుదును. వారిలో ఇద్దరు బుకీనా ఫాసూకు చెందిన మన ఇద్దరు నవయువకులు ఉన్నారు. వీరు 11 జూన్ సాయంత్రం తమ ప్రాంతంలోని డోరి రీజన్‌కు చెందిన ఒక గ్రామంలో ఉండగా ఆ గ్రామంపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఆ దాడిలో చాలా మంది ప్రజలు మృతి చెందారు. వారిలో మన ఈ ఇద్దరు నవయువకులు కూడ ప్రాణాలు కోల్పోయారు. వీరు ఇద్దరు తమ దుకాణంలోనే పనిచేసుకుంటున్నారు. కాల్పులు జరిగాయి. అక్కడికక్కడే వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారిలో ఒక యువకుని పేరు డికూ జకరియ్య కాగా, వీరి వయస్సు 32 సంవత్సరాలు. డోరి రిజన్‌లో వీరు రీజనల్ ఖాయిద్ ఖుద్దాముల్ అహ్మదియ్యగా కొనసాగుచున్నారు. మదర్సతుల్ హిఫ్జ్ ఘనాలో ఖుర్‌ఆన్ కరీంను హిఫ్జ్ కోసం వెళ్ళారు. కొంత కాలం అక్కడ ఉండి ఖుర్‌ఆన్‌ను గుర్తుకు చేశారు. ఆపై తిరిగి వచ్చారు. ఎల్లప్పుడు జమాఅత్ పని కోసం ముందుండేవారు. ప్రతి పనిని సంతోషంగా ముందుకు వచ్చి పూర్తి చేసేవారు. 5 పూటల నమాజ్‌ను క్రమం తప్పకుండా సల్పేవారు. తహజ్జుద్ మరియు నవాఫిల్ నమాజ్‌లను కూడ క్రమం తప్పకుండా సల్పేవారు. తమ చందాలను క్రమం తప్పకుండా చెల్లించేవారు. నెలవారి ఆధాయం కాకుండా మరేవిధమైన ఆధాయం వచ్చిన కూడ వెంటనే చందా చెల్లించేవారు. జమాఅత్ మరియు ఖిలాఫత్ తో స్వచ్ఛమైన ప్రేమాభిమానాలను కల్గియుండేవారు. వారి ప్రాంతీయ మిష్నరీ గారు ఇలా తెలిపారు: వారితో చివరిసారిగా కలిసినప్పుడు ఖలీఫా గారితో ఎప్పుడు కలుస్తాము అని అడిగారు. ఖలీఫాను చూడాలని, కలవాలని చాలా కోరిక ఉండేది వారికి. వారి ముఅల్లిమ్ గారు ఇలా వ్రాసారు: వీరు ఒక ఆదర్శవంతమైన యువకులు. వీరి జ్ఞాపకార్థం వీరి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నాడు.

రెండవ అమరుడు డీకూ మూసా గారు. వీరి వయస్సు 34 సంవత్సరాలు. వీరు ఆ సమయంలో తమ మజ్లిస్ సైతింగాలో ఖాయిద్‌ఖుద్దాముల్ అహ్మదియ్యగా సేవలు అందిస్తున్నారు. జమాఅత్ కార్యాక్రమాలన్నింటిలో చాలా చురుకుగా పని చేసేవారు. ఇతరులను కూడ తీసుకవచ్చేవారు. నమాజ్‌లు మరియు చందాలు క్రమం తప్పకుండా చెల్లించేవారు. వారి గ్రామంలో మస్జిద్‌లేదు. ఒక షెడ్‌ను నిర్మించి అక్కడే క్రమం తప్పకుండా నమాజ్‌ను సల్పే ఏర్పాటు చేశారు. వీరు నాకు కూడ క్రమం తప్పకుండా లేఖలు వ్రాసేవారు. కేంద్రం నుండి ఎవరు పర్యటనకు వెళ్ళిన కూడ వీరు వారి కోసం ఆతిథ్యంను ఏర్పాటు చేసేవారు. వారికి తోడుగా ఉండేవారు. సహకరించేవారు, పర్యటనలో కూడ తోడు ఉండేవారు. వీరి జ్ఞాపకార్థం. ఇద్దరు భార్యలు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అల్లాహ్ తాలా వీరిని మన్నించుగాకా!, వీరిని కనుకరించును గాకా! వీరి స్థాయిని పెంచును గాకా!.

ఆ ఇరువురు అమరులను గూర్చి అక్కడి అమీర్ జమాఅత్ గారు ఈ విధముగా వ్రాసారు: ఈ ఇద్దరు యువకులు మన ప్రాంతీయ మిష్నరీ డీకూ అహ్మదూ బొరిమా గారి సోదరులు. ప్రస్తుతానికి రేడియో అహ్మదియ్య డోరికి ఇంచార్జ్‌లుగా ఉన్నారు. వీరి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తండ్రి గారైన ఇబ్రహీం బోంతీ గారి ద్వార వచ్చింది. వారు చాలా స్వచ్ఛమైన ఉత్సాహవంతులైన అహ్మదీయ్య ప్రచారకులు. పైగా డోరి రిజన్‌కు జయిమ్ అన్సారుల్లాహ్‌గా కూడ పని చేశారు. 2011లో వారు మృతి చెందారు. మరల అమీర్ గారు దుఆ కోసం కూడ వ్రాసారు: బుకీనా ఫాసూలో 2015 నుండి ఉగ్రవాదులు దాడులు చేస్తున్నారు. ఆ దేశ ఉత్తర దిశలో చాలా ఎక్కువ విస్పోటంను సృష్టిస్తున్నారు. 20లక్షల కంటే ఎక్కువ జనాబా ఇళ్ళను కోల్పోయి రోడ్డున పడ్డారు. అల్లాహ్ తాలా వారందరికి శాంతియుత జీవనాన్ని ప్రసాదించుగాకా!, ప్రపంచ ఆర్థిక, ఆహార, రాజకీయ పరిస్థితులు కూడ సరిగా లేనందున ఉగ్రవాదులు పెరిగిపోతున్నారు. ఇంకా పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అల్లాహ్ తాలా మానవజాతిని కరుణించుగాకా!, వారికి బుద్దిని ప్రసాదించుగాకా!.

రెండవ ప్రస్తావన ముహమ్మద్ యూసూఫ్ బిలోజ్ గారిది. వీరు నూరంగ్ ఖాన్ గారి కుమారులు. ఉమర్ కోట్ జిల్లా సింద్‌కు చెందిన సాధిఖ్ పూర్ నగరానికి చెందిన వారు. వీరు కూడ కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు బలూచ్‌కు చెందినవారు. డేరా ఘాజి ఖాన్‌కు చెందిన వారు. అక్కడే వీరు జన్మించారు. 1934లో హజ్రత్ మౌలాన గులాం రసూల్ రాజీకి గారి ద్వారా వారి ద్వారా వారి కుటుంబంలో అహ్మదియ్యత్ వ్యాపించింది. పాకిస్తాన్ ఏర్పడిన తరువాత వీరు ప్రస్థానం చేసి తహ్‌రీకే జదీద్ వ్యవసాయ భూములు ఉన్నటు వంటి ఉమర్‌కోట్ జిల్లాలోని సాధిఖ్‌పూర్ గ్రామంలో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఆ తరువాత కొంత కాలం సుమారు 6 సంవత్సరాల పాటు రబ్వాలో కూడ ఉన్నారు. వారు ఉంటున్న వీధిలో మస్జిద్ సేవకుడిగా కూడ సేవలందించు భాగ్యాన్ని కూడ వీరు పొందారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ కూడ చేశారు. వీరి జ్ఞాపకార్థం వీరి భార్యతో పాటు 7గురు కుమారులు, 4 గురు కుమార్తెలు ఉన్నారు. వారి ఒక కుమారుడైన షబ్బీర్ అహ్మద్ గారు మురబ్బి సిల్‌సిలాగా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం అయివరి కోస్ట్‌లో ఉన్నారు. ప్రచార మైదానంలో ఉండడం వలన తండ్రి జనాజలో పాల్గొనలేక పోయారు. మృతుని ఇద్దరు మనుమలు కూడ మురబ్బి సిల్‌సిల్‌గా సేవలందిస్తున్నారు.

వారి కుమారుడైన షబ్బీర్ సాహెబ్ మురబ్బి సిల్‌సిలా గారు ఈ విధముగా వ్రాసారు: మృతుడు చాలా విశిష్టతలను కల్గినవారు. మేము బాల్యం నుండే వారు తహజ్జుద్ నమాజ్ సల్పుచుండగా చూశాము. ప్రతిరోజు ఫజర్ తరువాత గట్టిగా ఖుర్‌ఆన్ పారయణం చేసేవారు. ఖిలాఫత్‌తో అమితమైన ప్రేమాభిమానాలు కల్గియుండేవారు. నేను ఎప్పుడు ఇంటికి వెళ్ళిన కూడ నన్ను పిలుచుకొని ఇలా అనేవారు. నేను చెప్పే రెండు విషయాలను ఎల్లప్పుడు గుర్తుంచుకొనుము. ఖిలాఫత్‌తో ఎల్లప్పుడు విధేయుడిగా ఉండుము. నీ వఖ్ఫ్ బాధ్యతలను నీవు నిర్వర్తించుము. మరల ఇలా తెలిపారు. ఆతిథ్య మర్యాదలు చాలా బాగా చేసేవారు. దారి గుండా వెళ్ళే వారిని కూడ ఇంటికి తీసుకవచ్చేవారు. వారికి సానుభూతిని తెల్పడానికి కూడ చాలా మంది అహ్మదీయేతరులు, హిందువులు మొ॥ వారు వచ్చారు. వారిని గూర్చి చాలా గొప్పగా కొనియాడారు. వారు పేదలకు కూడ చాలా సహాయం చేసేవారు అందుకే వారు మా తండ్రి చనిపోయాడు అని కూడ పలికారు.

మూడవ ప్రస్తావన ముబారిజా ఫారూఖ్ (వఖ్ఫే నౌ యువతి) గారిది. వీరు ఫారూఖ్ అహ్మద్ గారి కుమార్తె. వీరు రబ్వాకు చెందినవారు. ఈ యువతి కూడ కొన్ని రోజుల క్రితమే మృతి చెందినది. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. ఈ యువతి 11 సంవత్సరాల వయస్సులో ఉండగా హైటెన్షన్ విద్యుత్ తీగలకు చేతులు తాకడం వలన వారి రెండు చేతులు పనిచేయకుండా పోయాయి. ఫలితముగా రెండు చేతులను తీసివేయవలసి వచ్చింది. ఆ స్థితిలో కూడ ఆ యువతి ధైర్యాన్ని కోల్పోలేదు. తన విద్యను కొనసాగించింది. ముందుగా ఆ యువతి నోటితో వ్రాయడం మొదలు పెట్టినా తరువాత రెండు మోచేతులతో వ్రాయడంను అలవాటు చేసుకొంది. అలా కొన్ని రోజులలోనే చాలా అందమైన వ్రాతను వారు అలవాటు చేసుకున్నారు. అలా విద్యాభ్యాసంను కూడ కొనసాగించారు. కొంత కాలం తరువాత ఈ కుటుంబం రబ్వాకు ప్రస్థానం చేసింది. ఇక్కడ కూడ వారు తమవిద్యను కొనసాగించారు. 2013లో బి.ఏలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైనారు. ఆ తరువాత తాలీముల్ ఇస్లాం కాలేజ్ నుండి ఎం.ఏ అరబి పూర్తి చేశారు. వఖ్ఫే నౌ కావున వీరు కొంత కాలం తాహిర్ హార్ట్ ఇన్స్టిట్యూట్‌లో కూడ సేవలందించారు. ఖుర్‌ఆన్ కరీంను తప్పులు లేకుండా పదాల అర్థంతో నేర్చుకున్నది. ఎల్లప్పుడు 100 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించేవారు. వారు ఉంటున్న వీధిలో ఖుర్‌ఆన్ అనువాద క్లాస్‌లను ఏర్పాటు చేసేవారు. వారి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులతో పాటు వారి ఇద్దరు సోదరులు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా! వారిని కరుణించుగాకా!, వారి తల్లి దండ్రులకు సహనాన్ని ఓర్పును ప్రసాదించుగాకా!.

తదుపరి ప్రస్తావన గౌ॥ ఆస్మమాన వత్తార గారిది. వీరు అయివరి కోస్ట్‌లో సాసాదగో ప్రాంతంలో ముఅల్లిమ్ సిల్‌సిలాగా సేవలందిస్తున్నారు. వీరు కూడ కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

అక్కడి మిష్నరి ఇంచార్జ్ గారు ఇలా వ్రాసారు: మృతుడు సాధారణ స్వభావాన్ని కల్గియుండేవారు. నమాజ్ మరియు రోజాలను పాటించేవారు. మంచి స్వభావం గలవారు, దుఆలు చేయువారు, పుణ్యకార్యములు చేయువారు, మహోన్నతులుగా ఉండేవారు. ఎక్కువగా నవాఫిల్ సల్పేవారు. సోమవారం మరియు గురువారం నఫిలీ ఉపవాసాలు పాటించేవారు. చాలా ఎక్కువగా వారి దుఆలు ఆమోదం పొందేవి. ఖిలాఫత్ పట్ల వారికి అమితమైన అభిమానం, ఒక ఉన్నతమైన ముబల్లిఘ్‌గా చెప్పుకోవచ్చును. 1997లో ఒక కల ద్వారా వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఆ కల ఇలా గలదు. అక్కడ ఒక అటవి ప్రాంతం ఉన్నది. దాని ప్రక్కనే నాసియాం అనే ఒక గ్రామం గలదు. వీరు అక్కడికి ఆ అడవి మార్గం ద్వారా వెళ్ళుచున్నారు. ఒక ఖడ్గం ద్వారా వారు వెళ్ళడానికి దారిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆ పనితో పాటు కలిమే తయ్యిబాను గట్టిగా చదువుచున్నారు. మరల వారు ఇలా తెలిపారు. ఆ కలను చూసిన తరువాత ఒక అహ్మదియ్య మిష్నరి ఉమర్

మఅజ్ గారు నాసియాఁ గ్రామానికి ప్రచారం చేయుటకు వచ్చారని నాకు తెలిసింది. కావున నేను కూడ స్వయముగా నాసియాఁ గ్రామానికి వెళ్ళాను. కావున నేను జమాఅత్ సందేశాన్ని విన్న వెంటనే బైఅత్ చేశాను. ఆపై ఇలా అన్నారు. ఈ సందేశాన్ని స్వీకరించమనియే అల్లాహ్ తాలా నాకు కల ద్వారా తెలిపాడు. ప్రయత్నించి నేను ఆ గ్రామానికి చేరుకున్నాను. అక్కడ నాకు ధర్మం లభించింది. మొత్తానికి వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. తమ జీవితాన్ని అంకితం చేశారు. ఆ తరువాత క్రమం ముఅల్లిమ్ సిల్‌సిలాగా తమ సేవలను అందించసాగారు. 2002లో దేశంలో మతతత్వ పోరాటాలు చెలరేగాయి. ఫలితముగా వారి తో కేంద్రం సరిగి సంప్రదింపులు జరుపలేక పోయింది. కాని ముఅల్లిమ్ గారు తమ గ్రామంలో మరియు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి గ్రామాలతో సంప్రదింపులు కొనసాగించారు. జమాఅత్ సభ్యుల కోసం విద్యాబ్యాస కార్యక్రమాలను కొనసాగించారు. ఆ తరువాత కేంద్రం నుండి సంప్రదింపులు కొనసాగించారు. ఆ విధముగా వారు తమ గ్రామం లో తన ఇంటికి సమీపంలోనే ఒక మస్జిద్‌ను నిర్మించారు. అక్కడే వారు జమాఅత్ సభ్యులకు విద్యాభ్యాసం చేయించేవారు. అదే విధముగా జాతీయ స్థాయిలో కూడ ప్రతి జమాఅత్ కార్యక్రమంలో చాలా దూరం ప్రయాణించి పాల్గొనేవారు. 1998లో వారు జల్సా సాలాన యుకేలో కూడ పాల్గొన్నారు. వారికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్(రాబే‌హ్ రహ్మతుల్లాహ్ గారిని కలుసుకునే భాగ్యాన్ని కూడ పొందారు. హుజూర్ రహ్మతుల్లాహ్ గారితో ఎం.టి.ఏ కార్యక్రమమైన ద ఫ్రెంచ్ ములాకాత్ లో కూడ పాల్గొను భాగ్యము లభించింది. ఆ భాగ్యానికి వారు చాలా సంతోషించారు. ఆ విషయాన్ని గూర్చి ఆ ములాకాత్ నా జీవితంలోనే ఒక మరుపురాని ఘట్టం దానిని నేను వివరించలేను అని ప్రజలకు తెలిపేవారు.

2004లో నేను బుకీనా ఫాస్ పర్యటనకు వెళ్ళినప్పుడు వారు నన్ను కూడ కలిసారు. ఆ సమయంలో ఇలా అన్నారు. నేను మీతో ఒక నూతన జీవితాన్ని పొంది కలుస్తున్నాను. అందుకు గల కారణాన్ని ఈ విధముగా తెలిపారు. రెండు నెలల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురైనాను. కుటుంబ సభ్యులు బహుశా నేను చివరి దశలో ఉన్నాను అని భావించారు. ఆ సమయంలో నేను ఒక కలను చూశాను. అనగా వారు నన్ను కలలో చూశారు. నేను వారి తలను ప్రేమతో నిమురు చున్నాను. మరల ఇలా తెలిపారు. ఆ కలలోనే నేను నా అనారోగ్యం మొత్తం నన్ను వదిలి వెళ్ళినట్లుగా అనిపించింది. నేను మేల్కొని చూడగా నిజానికి కూడ ఆ అనారోగ్యం నన్ను వీడి వదిలి వెళ్ళింది. నేను ఆరోగ్యముగా ఉన్నాను. మొత్తానికి నేను ఆ ప్రాంతాన్ని పర్యటించినప్పుడు వారు ఆ కలను గూర్చి తెల్పిన తరువాత నేను చూసిన ఆ కలను వాస్తవ రూపంలో కూడ పూర్తి చేయండి అని విన్నవించుకున్నారు. ఆపై వారు తమ తలను ముందుకు అంటూ తపై చేతిని త్రిప్పమని వేడుకున్నారు. మొత్తానికి వారు చాలా ఆనందంగా ఉన్నారు. ఖిలాఫత్ పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు ఉండేవి. నేను జమాఅత్‌కు సేవ చేయడం వలనే నాకు ఈ పునర్జమ్మ లభించింది , కావున ఈ సేవలోనే జీవితాన్ని కొనసాగిస్తాను అని ప్రజలకు తెలియజేసేవారు. వారు ఆ వాగ్దానాన్ని నెరవేర్చుకున్నారు. 94 సంవత్సరాల వయస్సులో కూడ ఆరోగ్యముగా ఉత్సాహంగా సేవలందించారు. అంత వృద్ధాప్యంలో కూడ సమీపంలో ఉన్న జమాఅత్‌లను స్వయముగా పర్యటించేవారు. నేను 2008లో ఘానాకు వెళ్ళిన సమయంలో వారు రెండవసారి నన్ను కలిసారు. వారు ఘాన యొక్క జూబ్లీ జల్సాలో పాల్గొన్నారు. చాలా సంతోషంగా ఉన్నారు.

బందూకూ రీజనల్ మిష్నరీ షాహిద్ గారు ఈ విధముగా తెలిపారు. పాకిస్తాన్ ముబల్లిఘ్‌లతో చాలా ప్రేమతో వ్యవహరించేవారు. చాలా వినయ విధేయతలతో కలిసేవారు. చాలా గౌరవించేవారు. ఆర్థిక త్యాగాలలో కూడ ఎల్లప్పుడు ముందుండేవారు. క్రమం తప్పకుండా చందాను చెల్లించేవారు. మరల ఇలా తెలిపారు. ఈ సంవత్సరం జనవరి చివరిలో నేను వారి గ్రామానికి పర్యటణ కోసం వెళ్ళినప్పుడు ఆ ముఅల్లిమ్ గారు నాతో ఈ సంవత్సరం నేను వెళ్ళిపోతున్నాను అని అన్నారు. అందుకు నేను మీరు ఈ సంవత్సరం ఎక్కడికైన ప్రయాణం చేస్తున్నారా? అని అడుగగా, లేదా ఈ ప్రపంచం నుండి వెళ్ళు చున్నాను అని అన్నారు. ఎందుకనగా ఈ సంవత్సరం నేను చాలా సంతోషంగా ఉన్నాను. ముబల్లిఘ్ గారు ఇలా తెలిపారు. వారు ఇలా తెలిపారు నేను అల్లాహ్ ప్రీతి కోసం జీవితమంతయు జమాఅత్‌కు సేవ చేశాను. " అల్లాహ్ తాలాపై వారికి చాలా నమ్మకం ఉండేది." ఇప్పుడు నేను నా జీతాన్ని తీసుకోవడానికి అల్లాహ్ సన్నిధికి వెళ్ళుచున్నాను. తమ మరణానికి ఒక వారం ముందు తమ కుటుంబ సభ్యులతో వారు ఇలా అన్నారు. అల్లాహ్ తాలాతో నేను ఒక వారం రోజుల ఒప్పందం చేసుకున్నాను. ఒక వారం మాత్రమే మిగిలింది. ఒక వారం తరువాత జుమా రోజున ఉదయం వేళ అలవాటు ప్రకారంగా తహజ్జుద్ కోసం మేల్కొన్నారు. వజూ చేసుకున్నారు. వజూ పూర్తిగా చేసుకున్న వెంటనే అక్కడే క్రింద పడి తమ సృష్టికర్త వద్దకు చేరుకున్నారు. వారికి కళ్ళు తిరిగాయి. అక్కడే పడిపోయారు. ఇలాంటి స్వచ్ఛమైన, విధేయత గలవారిని కూడ అల్లాహ్ తాలా సుదూర ప్రాంతాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు అనుగ్రహించాడు. వారందరు ఇస్లాం సందేశాన్ని ప్రపంచానికి తెలియజేస్తున్నారు. అల్లాహ్ తాలా ఇలాంటి నిస్వార్థ జీవులను జమాఅత్‌కు అధిక సంఖ్యలో అనుగ్రహించుగాకా!, వారికి సేవ చేయుభాగ్యాన్ని కూడ అనుగ్రహించు గాకా!.

వారి జ్ఞాపకార్థం 5 గురు కుమారులు, 6 గురు కుమార్తేలు ఉన్నారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అందరు అహ్మదియ్యత్‌పై నిలకడగా ఉన్నారు. అల్లాహ్ తాలా వారందరికి స్థిరత్వంను అనుగ్రహించుగాకా!, వారి తండ్రి గారి అడుగుజాడలో నడిచే భాగ్యాన్ని కల్పించుగాకా!.

జుమా నమాజ్‌తరువాత వీరందరి పరోక్ష జనాజ నమాజ్‌లను చదివించుతాను.

---

నా శిష్యుడైన చిరాఘ్ దీన్ జమ్ము వాస్తవ్యులు మత భ్రష్టతను స్వీకరించడంతో మన వ్యతిరేకులకు మరొకసారి ఆనందం కల్గినది. అతని మత భ్రష్టత్వం తరువాత దాఫీ ఉల్ బలహ మరియు అహలుల్ ఇస్తిఫా సంచికలో దేవుని నుండి సందేశము పొంది అతడు దేవుని ప్రకోపానికి కారకుడైనాడు అనే దైవవాణిని ప్రచురించడంతో కేవలం నాతో గల శత్రుత్వం వలన కొందరు మౌల్వీలు అతనినితో మిత్రుత్వంను పెంచుకొనిరి. పైగా వారు "మినారతుల్ మసీహ్ " నామముతో ఒక పుస్తకమును రచించి అందులో నన్ను దజ్జాల్‌గా పేర్కొనడం జరిగినది. అంతేగాకా తనను గూర్చి " నేను ఒక సందేశహరున్ని, నేను దేవుడు అవతరింపజేసిన వారిలో ఒకరిని, పైగా హజ్రత్ ఈసా నాకు ఒక కర్రను ఇచ్చినాడు, తద్వారా నేను ఆ కర్రతో దజ్జాల్‌ను (అనగా నన్ను) హతమార్చెదనని" తెలుపే ఒక దైవవాణిని కూడ ప్రచురించినారు. మినారతుల్ మసీహ్‌లో సుమారు సగ భాగం నేను దజ్జాల్ నని, నేను అతని హస్తములతో హతము చేయబడుదునని మాత్రమే వ్రాయబడి యున్నది. అంతేగాకా ఈ విషయాన్ని అల్లాహ్ తాలా మరియు హజ్రత్ ఈసా ఇరువురు చెప్పినట్లు కూడ తెలుపడమైనది. కాని చివరికి ఏమి జరిగినదో ప్రజలందరికి తెలియంది కాదు. ఏప్రిల్ 4, 1906లో గత్తర వ్యాది సోకడం వలన తన ఇరువురు కుమారులతో పాటు మరణించి నా భవిష్యవాణికి నిదర్శనముగా నిలిచిరి. చివరికి చాలా నిరుత్సాహంతో వారు తమ ప్రాణాలను వీడిరి, మరణమునకు కొన్ని రోజుల ముందు ముబాహిలాతో కూడిన ఒకలేఖలో తన పేరును, నాపేరును వ్రాసి మా ఇరువురిలో ఏవరైతే అసత్యవంతులో వారిని నాశనం చేయమని అల్లాహ్ తాలాతో వేడుకోవడం జరిగినది. దేవుని అద్భుతశక్తి ఎంతో గొప్పది, అందుకే ఆ కాగితమును వ్రాయువారు వ్రాస్తూ ఉండగానే చిరాఘ్ దీన్ మరియు అతని ఇరువురు కుమారులు గత్తర వ్యాదితో ఆ రోజే మరణించడం జరిగినది. "ఫ అతబిరు యా ఉలిలిల్ అబ్‌సార్". నాకు వ్యతిరేకంగా దైవవాణిలు అందుచున్నాయని వాగ్దానం చేయువారి మరియు నన్ను దజ్జాల్‌గా నిర్ణయించిన వారి పరిస్థితి ఇది. ఎవరు కూడ వారి ఈ దుస్థితిని గూర్చి ఆలోచించరు. చివరికి తెలుపునది ఏమనగా పాపం మౌల్వీ గార్లు చిరాఘ్ దీన్‌ను వెంట వేసుకున్నను వారు తమ లక్ష్యంలో విజయము సాధించలేక పోయిరి.

ఇతని తరువాత మరో చిరాఘ్ దీన్ తలెత్తడం మొదలు పెట్టాడు. అనగా డాక్టర్ అబ్దుల్ హకీం ఖాన్. ఈ వ్యక్తి కూడ నన్ను దజ్జాల్‌గా పేర్కొంటు గతంలో చిరాఘ్ దీన్ ప్రకటించుకున్నట్లు ఈ వ్యక్తి కూడ తనకు తాను సందేశహరులలో ఒకరిగా ప్రకటించుకున్నాడు. కాని గతంలో చిరాఘ్ దీన్‌కు నన్ను హతమార్చుటకు హజ్రత్ ఈసా కర్ర ఇచ్చినట్లు ఈ వ్యక్తికి కూడ కర్ర ఇచ్చాడా? లేదా? అనే విషయం మాత్రం నాకు ఇంకా అర్థం కావడం లేదు. × ఈ వ్యక్తి చిరాఘ్ దీన్ కన్న ఎక్కువ గర్వితుడు, పొగరుబోతు. అంతేగాక దూషించడంలో కూడ చిరాఘ్ దీన్‌ను మించిపోయాడు. అసత్యంలో అతనిని కూడ దాటవేసి చాలా ముందుకు వెళ్ళడం జరిగినది. ఈ పిడికేడు మట్టిగల చంచల మనస్తత్వపు వ్యక్తి యొక్క మత భ్రష్టతతో మన వ్యతిరేకులు వారికి ఒక సంపద లభించినట్లు చాలా సంతోషించారు. కాని వారు ఇంతగా సంతోషించే బదులు ఒక్కసారైన చిరాఘ్ దీన్‌ను గుర్తుచేసు కున్నచో ఎంత భాగుండును?. ఏ దేవుడైతే మన వ్యతిరేకుల ఆనందాన్ని అనాధిగా వారి

నుండి దూరం చేయుచున్నాడో, ఆ దేవుడే చిరాఘ్ దీన్ పరిణామమును గూర్చి తెల్పినట్లు నేడు కూడ అదే విధముగా రెండవ చిరాఘ్ దీన్‌గూర్చి అనగా అబ్దుల్‌హాకీం పరిణామమును గూర్చి తెలిపినాడు. ఇందులో సంతోషించవలసిన విషయం ఏమున్నది, కొన్ని రోజులు వేచిఉన్నచో పరిణామము తెలిసి వచ్చును. ఆశ్చర్యకర విషయం ఏమిటనగా ఒక మూర్ఖుడు మత భ్రష్టుడైనందుకు ఇందులో ఇంతగా సంతోషించవలసిన అవసరం ఏమియున్నది?. మనపై అల్లాహ్ తాలా అనుగ్రహం ఉన్నందు వలనే ఒకవేళ ఒక్కడు తన దురదృష్టం కొలది మత భ్రష్టుడైనచో అతని స్థానంలో వేల సంఖ్యలో చేరుచున్నారు.

అన్నింటిని మించిన మరో విషయం ఏమిటనగా ఒకడు మత భ్రష్టుడైనంత మాత్రమున అతడు ఏ ధర్మము నుండి మతభ్రష్టుడైనాడో ఆ ధర్మము చెడ్డదని ఏలా నిర్ధారించగలము. హజ్రత్ మూసా (అ) కాలంలో కూడ అనేకులు మత భ్రష్టులైన విషయం మన వ్యతరేకులకు తెలియదా? మరల అనేక మంది దుర దృష్ఠవంతులు కూడ హజ్రత్ ఈసా (అ) కాలంలో భ్రష్టులైరి, అదే విధముగా అనేక మంది దుర దృష్ఠవంతులు, మూర్ఖులు కూడ మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో భ్రష్టులైరి. ముసల్మ కజ్జాబ్ కూడ ఆ భ్రష్టులలో ఒకడే కదా? అందుకే మతభ్రష్టుడైన అబ్దల్ హాకీం భ్రష్టతవలన ఈ స్వఛ్ఛమైన జమాఅత్ అసత్యమైనదని కేవలం మూర్ఖులు మాత్రమే భావించెదరు. హాఁ వీరు కేవలం కొన్ని రోజుల వరకే అసత్య సంతోషమును పొందెదరు.

ఈ అబ్దుల్ హాకీం ఖాన్ తన పుస్తకములో నా నామమును ప్రస్తావించుతు ఈ విధముగా వ్రాసెను: అతను చేసిన మసీహ్ మౌవూద్ వాగ్దానమును ఒకవ్యక్తి తిరస్కరించెను, అప్పుడు అతనికి స్వప్నంలో ఆ తిరస్కరించిన వ్యక్తి గత్తరకు బలి అయ్యి మరణించినట్లు చూపించడం జరిగినది. మొత్తానికి అతడు గత్తర వలనే చనిపోయాడు. కాని నేడు స్వయంగా మరొకరు మతభ్రష్టుడై దూషించుచున్నాడు. చాలా దారుణమైన పదాలతో తిట్టుచున్నాడు. అసత్య ఆరోపణలు చేయుచున్నాడు. మరి నేడు గత్తర వ్యాధి అంతరించి పోయినదా?.

దేవుని ప్రవక్తలను విశ్వసించడమే ఏకేశ్వరత్వంను విశ్వసించుటకు మూల కారణమగును, ఆ రెండింటి అనుబంధాలు ఒకదానితో మరొకటి విడదీయరానివి. ఏ వ్యక్తి అయితే ప్రవక్తను అనుసరించకుండానే దైవత్వంను పొందినట్లు వాగ్దానం చేయునో అతని వద్ద మూలుగు లేని కేవలం ఎండిపోయిన ఒక ఎముక మాత్రమే ఉన్నదన వచ్చును. మరియు అతని చేతులలో వెలుగులు జిమ్మని దీపం మాత్రమే ఉన్నదన వచ్చును. ఇదియేగాకుండా ఒకవ్యక్తి దేవుడు ఒక్కడే అని, అతనికి సాటి ఎవ్వరు లేరని విశ్వసించి, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించకున్నను విముక్తి లభించునని ఆలోచించినచో, అటువంటి వ్యక్తి హృదయం చలణం లేనిదని, అంధకారంతో నిండినదని, అతనికి దైవత్వంను గూర్చి ఒక్క అక్షరం ముక్క కూడ తెలియదని అర్ధం చేసుకోవలెను..... ఎవరైతే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించకున్నను కేవలం దేవుని ఏకత్వంను స్వీకరించినచో అతడు విముక్తి పొందుననే నమ్మకం కల్గినయుందురో వాస్తవానికి వారందరు అంతర్గంతగా మతభ్రష్ఠులే, వాస్తవానికి వారందరు ఇస్లాం యొక్క శత్రువులే, వారు తమ భ్రష్ఠత్వం కొరకు ఒక మార్గమును అన్వేషించు కొనుచున్నారు, ఇలాంటి వారిని ప్రోత్సహించడం ఏ ధర్మకర్తకు తగదు, విఛారకరమైన విషయం ఏమిటనగా, మా వ్యతిరేకులు మౌల్వీలుగా, విద్యా వేత్తలుగా భావించబడుచున్నను ఇలాంటి వారి చేష్టలకు ఆనంద పడిపోవుదురు. వాస్తవానికి వీరందరు ఏదో ఒక కారణంతో నా పేరు ప్రతిష్ఠలకు తలవంపులు చేకూర్చవలెననే అన్వేషణలోనే ఎల్లప్పుడు వేచి ఉండువారే. కాని దురదృష్ఠం ఏమనగా వారి లక్ష్యంలో ఎల్లప్పుడు వారు అపజయాన్నే చవిచూస్తున్నారు. ముందుగా వీరు నాపై మత బావ్యాత్వము ఫత్వాను తయారు చేయించిరి. సుమారు రెండు వందల మౌల్వీలు దానిపై సంతకాలు చేసి నన్ను మతభ్రష్ఠునిగా తీర్మానించిరి. అంతేగాకా అందులోని వారిలో కొందరు ఏకంగా మతభ్రష్ఠత్వంలో వీరు యూదులను, క్రైస్తవులను మించినవారని కూడ ఫత్వాలు జారి చేసిరి. అంతేగాకుండా వీరిని ముసల్మానుల స్మశాన వాటికలో ఖననం చేయనీయ కూడదని కూడ ఫత్వాలు జారి చేసిరి. వారికి సలాములు చేయరాదు, వారితో చేతులు కలుపరాదు. వారి వెనుక నమాజ్ సల్పినచో అది నమాజ్‌గా భావించబడదు, పైగా నమాజ్ చదువువారు కూడ మతభ్రష్ఠులగుదురు. వీరు మత భ్రష్ఠులైనందున వీరిని మస్జిద్‌లో ప్రవేశించుటకు అనుమతించ కూడదు. మస్జిద్‌లు వారి వలన మలినమవును. ఒకవేళ ప్రవేశించినచో మస్జిద్‌లను కడుగవలెను. వారి సంపదను దోచుకోవడం సమంజసమే, వీరు హత్య చేయబడుటకు కూడ అర్హులే, ఎందుకనగా వీరు రక్తం ప్రవహింపజేయు మహ్దీ ఆగమనంను తిరస్కరించుచున్నారు, మరియు జిహాద్‌ను వ్యతిరేకించుచున్నారు, కాని వీరి ఈ ఫత్వాలన్ని జారి చేయబడి నప్పటికి వీరు మమ్ములను ఏమి చేయగల్గినారు, ఏ రోజున వీరు ఈ ఫత్వలను ప్రచురించి దేశంలో పంచిపెట్టినారో ఆ నాటికి నాచేతిలో పది మంది కూడ బైఅత్ చేయలేదు. కాని నేడు అల్లాహ్ అనుగ్రహంతో మూడు లక్షలకు పైగా బైఅత్ చేసినవారు ఉన్నారు. అంతేగాకా సత్యప్రియులు చాలా ఉత్సాహంతో ఈ జమాఅత్‌లో చేరుతున్నారు. విశ్వాసులకు భిన్నంగా అవిశ్వాసులకు దేవుడు ఈ విధముగానే సహాయంను అందించునా? అన్నింటిని మించి నేను ఇరవై కోట్ల ముసల్మానులను మతభ్రష్ఠులుగా నిర్ణయించినట్లు నాపై నిందలు మోపుచున్నారు, ఇంతకన్న పెద్ద అసత్యం మరొకటి గలదా? వాస్తవానికి మేము మతభ్రష్ఠత్వపు ఫత్వాలు జారియే చేయము. స్వయంగా వారి మౌల్వీలే మాకు వ్యతిరేకంగా ఫత్వాలు జారి చేసి పంజాబ్ మరియు భారతదేశ మంతయు వీరు మతభ్రష్ఠులని ఒక పీడనాన్ని సృష్ఠించిరి. ఆ ఫత్వాల వలన కొందరు మూర్ఖులు మాపట్ల తీవ్ర వ్యతిరేకతకు గురిఅయి మాతో సరిగా మాట్లాడడమే పాపంగా భావించి మాట్లాడడంను వదిలేసారు. ఏ మౌల్వీ అయిన లేదా ఏ వ్యతిరేకి అయిన లేదా మిద్దలపై ఆసీనులైన వారిలో ఎవరైన ఒక్కరు మేము ముందుగానే వారిని మతభ్రష్ఠులై నారని ఫత్వా జారిచేసినట్లు నిరూపించగలరా? ఒకవేళ ఎవరి వద్దనైన మేము మా వ్యతరేకుల కన్న ముందుగా వారిని మతభ్రష్ఠులని ఫత్వా జరిచేసినట్లు ఒక కాగితమైన, ఒక ప్రకటణ అయినా, ఒక సంచికైన ఉన్నచో వాటిని చూపించగలరు. అలా కానిచో స్వయంగా మీరే ఆలోచించండి, మత భ్రష్ఠులమని మీరే ప్రకటించి ఆపై మేమే ముసల్మానులను మతభ్రష్ఠులైనారని ప్రకటించినట్లు మాపై నిందమోపడం ఎంతవరకు సమంజసం అగును. ఈ అన్యాయము, అసత్యము, వాస్తవానికి సుదూరపు నిందలు అన్ని కలపి మమ్ము ఎంతటి హృదయ ఆవేధనకు గురి చేయుచున్నానో వివేకవంతులు ఒక్కసారైన ఆలోచించలేరా? మరల వారు వారి ఫత్వాల వలన మమ్ములను మతభ్రష్ఠులుగా ప్రకటించి, ఆపై ఏవ్యక్తి అయితే ఒక ముసల్మానుడిని కాపిర్ అని నిర్ధారించునో వాస్తవానికి అవిశ్వాసం తిరిగి నిర్ధారించిన వారిపైనే పడుతుందనే విషయంపై కూడ విశ్వాసాన్ని కల్గియున్నప్పుడు వారి విశ్వాసం ప్రకారమే వారిని మేము కాఫిర్‌లని ప్రకటించే నైతిక హక్కు కూడ మాకు లేదా?

మొత్తానికి వారందరు కొన్ని రోజుల వరకు మేము కాఫిర్‌ల మనే అసత్యము తో వారి హృదయాలను సంతోషపర్చుకున్నారు. కాని వారి ఆ సంతోషం కొన్ని రోజులకే దూరమవడంతో, మరియు అల్లాహ్ తాలా అనుగ్రహంతో భారతదేశం మంతట మా జమాఅత్ వృద్ధి చెందుతు వ్యాపించడంతో దిక్కు తోచని స్థితిలో వారు మరో రకమైన పన్నాగాలను అన్వేషించడం ప్రారంభించారు.

అనాడు ఆ రోజులలోనే నా భవిష్యవాణి ప్రకారంగా ఎవరో ఒక వ్యక్తి ఆర్యాసమాజంకు చెందిన పండిత్ లేఖరాంను నిర్ధేశిత సమయంలోపే హత మార్చినప్పుడు ఏ మౌల్వీకి కూడ నా భవిష్యవాణి పూర్తి అయినదనే, ఇస్లాం స్వచ్ఛత బహిర్గతమైనదనే ఆలోచనయే రాలేదు. అది కాకుండా వారు భవిష్యవాణి చేసిన వారిని ప్రభుత్వం ఎందుకు అదుపులోనికి తీసుకోవడం లేదని పదే పదే ప్రభుత్వానికి సూచనలు పంపేవారు. అయినను వారి ఆ కోరిక తీరకుండానే నీరు గారిపోయినది. అలా కొన్ని రోజులు గడిచిన పిమ్మట మరల డాక్టర్ ఫాదిరి మార్టిన్ క్లర్క్ నాపై ఒక హత్యా నేరంను ఆరోపించడం జరిగినది, దీనితో మన వ్యతిరేకులకు ఎంతటి ఆనందం చేకూరినదనగా వారు వారి ఆనందంను దాచుకోలేకపోయారు, మరి కొందరు మస్జిద్‌లలో ఏకంగా సాష్టాంగములు చేయుచు నాకు ఉరి శిక్ష లేదా దానికి సమానమైన శిక్షను విధించాలని దు:ఆలు చేశారు.

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| అహ్‌దీస్ బోధనలు | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి పర్యటణ నివేధిక:-**

**(26 జూన్ 2013, బుధవారం)**

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం 4:15 నిమిషాలకు మస్జిద్ బైతుస్సుబూహ్ కు వచ్చి ఫజర్ నమాజ్‌ను చదివించారు. నమాజ్ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాస భవానికి వెళ్ళారు.

ఉదయం వేళ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారు కార్యాలయానికి చెందిన లేఖలు, మరియు వివిధ దేశాల నుండి వచ్చిన ఫ్యాక్స్ మరియు నివేధికలను పరిశీలించారు. వాటిని గూర్చి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆపై వివిధ శాఖలకు చెందిన అనేక కార్యకలాపాలను నిర్వహించసాగారు.

కుటుంబ మరియు వ్యక్తిగత పరమైన పరిచయ కలయిక:-

కార్యక్రమం ప్రకారం హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 11:30 నిమిషాలకు తమ కార్యాలయానికి విచ్చేశారు. ఆపై పరిచయ కలయికల కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ నాటి ఉదయపు కార్యక్రమంలో 37 కుటుంబాలకు చెందిన 131 మంది సభ్యులు మరియు 42 మంది వ్యక్తిగత సభ్యులు ఇలా మొత్తంగా చూసినచో 173 మంది సభ్యులు తమ ప్రియతమ ఖలీఫాను కలుసుకునే భాగ్యాన్ని పొందారు.

ప్రతి ఒక్కరు తమ ప్రియతమ ఖలీఫాతో ఫోటో దిగే భాగ్యాన్ని కూడ పొందారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు విద్యార్థుని విద్యార్థులకు ప్రేమతో పెన్నులను బహుకరించగా, చిన్న పిల్లలకు చాక్లెట్స్‌ను పంచిపెట్టారు.

నేటి పరిచయ కలయిక కార్యక్రమములో ఈ క్రింది నగరాలలో ఉన్నటు వంటి జమాఅత్ సభ్యులు కుటుంబ పరంగా హుజూర్ అన్వర్ ను కలిసారు.

Fulda, Giesen, Wiesbaden, Offenbach, Mainz, Riedstadt, Darmstadt, Maintal, Usingen, Frankental, Hattersheim, München, Berlin.

బెర్లిన్ నుండి వచ్చిన కుటుంబాలు 550 కిలో మీటర్ల దూరం ప్రయాణం చేసి హుజూర్ అన్వర్ గారికి కలవడానికి వచ్చారు.

ఈ పరిచయ కలయికల కార్యక్రమం మధ్యాహ్నం 2:30 నిమిషాల వరకు కొనసాగింది.

**ఆమీన్ కార్యక్రమము:-**

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్‌కు చేరుకున్నారు. అక్కడ నిర్దేశిత ప్రణాళిక ప్రకారం ఆమీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ క్రింద పేర్కొనబడిన 24 మంది బాలబాలికల నుండి ఒక్కొక్క ఖుర్ఆన్ సూక్తిని ఆలకించిన తరువాత దుఆ చేయించారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న ఆ అదృష్టవంతులైన బాలబాలికల పేర్లు ఈ విధముగా గలవు:

అమన్ అహ్మద్, తౌసీఫ్ అహ్మద్, సాహిల్ అహ్మద్, తయ్యబ్ అహ్మద్ ఘమన్, సల్మాన్ అహ్మద్, హాషిం అహ్మద్ ఇర్షాద్, సజీల్ అహ్మద్ అస్లం, సబాహత్ అహ్మద్ ఎక్బాల్, మఆజ్ ఖైసర్ భట్, సర్మద్ అహ్మద్ భట్, ఫైజ్ అహ్మద్, సయ్యద్ హాషిర్ అహ్మద్, సయ్యద్ ముహమ్మద్ జువైబ్.

మలాయిక అహ్మద్, ఆయిజా నాసిర్ అహ్మద్, సమ్రన్ పర్వీన్, ఫతీహ సదూ, రాబిఅ అహ్మద్ బాజ్వా, మాహిరా ముజఫ్ఫర్, మదిహ్ బషీర్, మలాహత్ షకూర్, మహ్‌క్ అహ్మద్, మష్అల్ సారా అహ్మద్, కష్ఫెన్ యూసూఫ్.

| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

ఆమీన్ కార్యక్రమం తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళారు.

ఫుల్దా యొక్క మస్జిద్ బైతుల్ హంద్ శంకుస్థాపన:-

ఈ రోజు కార్యక్రమం ప్రకారం ఫ్రాంక్‌ఫోర్ట్ నుండి 115 కిలో మీటర్ల దూరంలో ఉన్నటు వంటి ఫుల్దా నగరంలో మస్జిద్ బైతుల్ హంద్ యొక్క శంకుస్థాపన కార్యక్రమము ఉండెను. సాయంత్రం 5 గంటలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాస భవనం నుండి బయటికి వచ్చి దుఆ చేయించారు. ఆ తరువాత ఫుల్దా నగరానికి బయలుదేరినారు. సుమారు 1 గంట 35 నిమిషాల పాటు ప్రయాణించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఫుల్దా నగరానికి చేరుకున్నారు. అక్కడి ప్రాంతీయ జమాఅత్ స్త్రీలు, పురుషులు, బాలబాలికలు అందరు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి రాకకోసం ఎదురుచూడ సాగారు. హుజూర్ అన్వర్ గారు వాహనం నుండి బయటికి రాగానే అందరు ఒక్కసారిగా నినాదాలు చేశారు. బాలబాలికలు దుఆలతో కూడిన పద్యాలను, స్వాగత పద్యాలను ఆలపించారు. మహిళలు తమ చేతులను ఎత్తుతూ హుజూర్ అన్వర్‌కు స్వాగతం పలికారు. ఈ రోజు ఫుల్దా జమాఅత్ సభ్యులకు చాలా సంతోషకరమైన, ఆనందమయమైన రోజు. హుజూర్ అన్వర్ గారి శుభప్రదమైన అడుగులు వారి నగరంలో మొదటిసారిగా పడ్డాయి. పైగా ఈ రోజు వారి మస్జిద్‌కు శంకుస్థాపన చేయుచున్న రోజు. ప్రతి ఒక్కరు సంతోషంతో నిండి యున్నారు. కృతజ్ఞతతో కూడిన సజ్దాలు చేస్తున్నారు. అందరు " స్వాగతం, సుస్వాగతం ఓ అమీరుల్ మోమినీన్ ! " అంటూ గట్టిగట్టిగా నినాదాలు చేశారు.

ఫుల్దా జమాఅత్ సదర్ గౌ॥ మజీద్ అహ్మద్ డోగర్ గారు , రిజనల్ ముబల్లిఘ్ గౌ॥ జఫరుల్లాహ్ సలాం గారు, ముఅల్లిమ్ సిల్‌సిలా మునవ్వర్ హుస్సైన్ గారు, హైసన్ నార్త్ రీజన్ అమీర్ గౌ॥ ముహమ్మద్ సయీద్ అహ్మద్ గారు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో చేతులు కలుపు భాగ్యాన్ని పొందారు. ఆపై వారు ఫుల్దా జమాఅత్ తరుపున హుజూర్‌కు స్వాగతం పలికారు.

ఈ సందర్భమును పురస్కరించుకొని ఫుల్దా నగరపు మొదటి మేయర్ మిస్టర్ స్టిఫెన్ గ్రోఎల్ మరియు ఎవేంజిలికల్ చర్చీ ఫాదర్ మత్తి ఫిషర్ గార్లు కూడ హుజూర్ అన్వర్‌తో చేయు కలుపు భాగ్యాన్ని పొందారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ముగ్గుపోసిన స్థలానికి చేరుకొని శంకుస్థాపనకు చెందిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమము ఖుర్ఆన్ పఠనంతో ప్రారంభం కాగా గౌ॥ మునవ్వర్ హుస్సైన్ ముఅల్లిమ్ సిల్‌సిలా గారు ఖుర్ఆన్ పారయణంను చేశారు. అట్టి సూక్తుల జర్మనీ అనువాదంను గౌ॥ రానా మునవ్వర్ అహ్మద్ ఖాన్ గారు చదివి వినిపించారు. ఆ తరువాత ఉర్దూ అనువాదంను మున్నవర్ హుస్సైన్ తౌర్ గారు చదివి వినిపించారు.

జర్మనీ అమీర్ గారి పరిచయ ప్రసంగం:-

ఆ తరువాత జర్మనీ దేశ అమీర్ గౌ॥ అబ్దుల్లాహ్ వాగిస్ హోవూజర్ గారు ఫుల్దా జమాఅత్‌ను గూర్చి పరిచయ ప్రసంగం చేశారు.

అమీర్ గారు తమ ప్రసంగంలో ఈ విధముగా తెలిపారు: ఫుల్దా నగరం జర్మనీ దేశంలోనే మధ్య భూభాగంలో ఉన్నది. ఈ నగరంలో క్యాథలిక్ బిషఫ్ యొక్క కార్యాలయం ఉన్నది. ఈ నగరం క్యాథలిక్ వర్గానికి చెందిన ఎక్కువ చర్చిలను కల్గిన నగరం. 17వ శతాబ్దంలో ఈ నగరంలో మొదటి సారిగా ప్రొటెస్టేంట్ వర్గానికి చెందిన చర్చిని కూడ నిర్మించారు. ఈ నగరం ఆది నుండి క్రైస్తవుల ప్రత్యేక నగరంగా నిలిచింది.

ఈ నగరంలో అహ్మదియ్య జమాఅత్ 1980 మధ్య సంవత్సరంలో

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్
SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA

ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

స్థాపించబడింది. ప్రారంభంలో 10 నుండి 15 కుటుంబాలు ఈ నగరంలో నివాసం ఉన్నాయి. ఆ తరువాత నెమ్మది నెమ్మదిగా జమాఅత్ సంఖ్యా పెరుగుతూ పోయింది.

1993లో ఇక్కడి జమాఅత్‌ను రెండు భాగాలుగా విభజించి జమాఅత్ అహ్మదియ్య ఫుల్డా ఈస్ట్ మరియు వెస్ట్‌గా నామకరణం చేయడమైనది. జమాఅత్ సభ్యులు ఈ నగరంలో ప్రేమానురాగాలతో కూడిన బోధనలను వ్యాపింప జేస్తున్నారు. ఇస్లాంకు వ్యతిరేకముగా ఉన్న భావజాలాన్ని, ఆలోచనలను దూరం చేస్తున్నారు. ఒక ప్రాంతీయ టీవి చానల్ ద్వారా జమాఅత్ కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నారు. ఈ నగరంలో ఉన్నటు వంటి 70% జమాఅత్ సభ్యులకు జర్మనీ దేశ జాతీయత లభించింది.

అమీర్ సాహెబ్ గారు మరల ఇలా తెలిపారు: ఈ నగరంలో మస్జిద్ కొరకు 4500 చదరపు మీటర్ల స్థలాన్ని మూడ లక్షల యాభై వేల యూరోలకు జమాఅత్ కొనుగోలు చేసింది. ఈ మస్జిద్‌కు రెండు మినార్‌లు ఉంటాయి. వాటి ఎత్తు 15 మీటర్లు ఉండును. పురుషులకు, మహిళలకు రెండు వేరు వేరు నమాజ్ ప్రాంగణాలుంటాయి. ఇవియే గాకుండా కార్యాలయాలు, ఇతర అవసరాల దృష్ట్యా కొంత ఖాళీ స్థలం కూడ ఉంటుంది. మస్జిద్‌పై ఒక గోపురం ఉంటుంది. ఈ నిర్మాణం కొరకు సంబంధిత ప్రభుత్వ అధికారులతో ఒక నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించడం జరుగుతుంది.

నగర కౌన్సిలర్ గారి ప్రసంగం:-

జర్మనీ అమీర్ గారి ప్రసంగం తరువాత నగర ప్రథమ కౌన్సిలర్ గారైన మిస్టర్ స్టిఫెన్ గ్రోఎల్ గారు మస్జిద్ బైతుల్ హంద్‌యొక్క శంకుస్థాపనను ఉద్దేశించి ఈ విధముగా ఉపన్యసించారు:-

అహ్మదియ్య జమాఅత్ కొన్ని దశాబ్దాల నుండి ఈ నగరంలో విస్తరించి యున్నది. ఈ విధముగా చూసినచో అహ్మదియ్య జమాఅత్ ఫుల్డా నగర పురాతన వాస్తవ్యులలో భాగస్వాములైనారు. మీరు సమాజం కోసం చేస్తున్న ఎన్నో ప్రయోజనాత్మక కార్యక్రమాలను గూర్చి కూడ తెలుసుకున్నాను. మీరు ఎంతో ఉత్సాహంగా అనేక రకాల సేవా కార్యక్రమాలను కూడ చేపట్టుచున్నారు.

మస్జిద్ విషయంలో తలెత్తిన సమస్యలు కూడ లౌకిక బద్ధమైన సమస్యలే. ప్రతి ఒక్కరికి తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచే హక్కు ఉన్నది. ఈ మత పరమైన స్వేచ్ఛ కూడ లౌకిక బద్ధమైన చట్టాల వలనే లభిస్తుంది.

మీరు ఈ నగరంలో మస్జిద్‌ను నిర్మించాలనుకోవడం మీరు ఈ నగర కార్యకలాపాలలో భాగస్వాములు అవడానికి సిద్ధముగా ఉన్నారనడానికి సంకేతం. మాటల ద్వారా కాకుండా చేతల ద్వారా మానవుని వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవచ్చు అని ఒక సామెత ఉన్నది. మీరు కేవలం మంచి మాటలను బోధించడమే కాకుండా గొప్ప గొప్ప పనులు చేస్తుండడాన్ని మేము చూస్తూనే ఉన్నాము. జమాఅత్ ఈ దేశ చట్టాలను గౌరవించడమే గాకుండా మనస్ఫూర్తిగా పాటిస్తుంది అనేది నిర్ణయాత్మక అంశం. అందుకే మనం అన్ని విధాలుగా మత సామరస్యతకు పాటు పడాలి. అప్పుడే దేశంలోని ఇతర క్రైస్తవులతో కూడ మీరు మంచిగా వ్యవహరిస్తారు అని ఆశించగలరు. మీరు నిర్మిస్తున్న మస్జిద్ కోసం ఫుల్డా నగరంలో చేస్తున్న శంకుస్థాపన నగర వాసులలో తప్పకుండ సోదరభావాన్ని, అభిమానాన్ని పెంచుతాయని మేము భావిస్తున్నాము.

ఈవెంజెలికల్ చర్చి ఫాదర్ గారి ప్రసంగం:-

ఆ తరువాత వెంజెలికల్ చర్చి ఫాదర్ మత్తి ఫిషర్ గారు మస్జిద్ బైతుల్ హంద్ శంకుస్థాపన కార్యక్రమం సందర్భమును పురస్కరించుకొని ఇలా ఉపన్యసించారు:

నేను నా సామాజిక వర్గం తరుపున అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు శుభాకాంక్షలను తెల్పుచున్నాను. నేటి ఈ రోజును అహ్మదియ్య జమాఅత్ కొరకు మరియు క్రైస్తవుల కొరకు ఒక ప్రత్యేకమైన రోజుగా అభివర్ణించ వచ్చును. ఈ రోజును శాంతిని ఆకాంక్షించు రోజుగా చెప్పుకోవచ్చును. ఎందుకనగా మస్జిద్ నిర్మాణ విషయంలో చాలా తక్కువ వ్యతిరేకత కనిపించింది. సంతోషంను వ్యక్తపరుస్తున్నారు. మనం పరస్పరం శాంతియుతముగా ఉంటామనే, మరియు మనందరికి స్వేచ్ఛ ఉన్నదనే ఆకాంక్షకు ఇదొక సంకేతం.

ఫాద్రి గారు మరల ఇలా అన్నారు: మనం పరస్పరం మన పేర్లతో గుర్తించబడాలనేదియే నా బలమైన కోరిక. ఒకవేళ బయట కలుసుకున్న కూడ ఒకరు మరొకరిని పేరుతో పిలుచుకునేంత సాన్నిహిత్యం ఉండాలి. మేము ప్రతి రోజు ఈ ప్రాంత ప్రజలకోసం ప్రార్థనలు చేస్తుంటాము. మనలో ఒకరు మరొకరికి విందులు ఇచ్చుకోవాలని, ఒకే చోట కూర్చొని విందులను ఆరగించాలనేది నా కోరిక. మనలో ఐక్యత ఏర్పడాలని, మనం అందరం ఒక మంచి మిత్రులుగా ఉండాలని కూడ నేను కోరుకుంటున్నాను. అల్లాహ్ తాలా ఈ మస్జిద్ శంఖుస్థాపనను శుభదాయకం చేయుగాకా!.

ఫాద్రి మత్తి ఫిషర్ గారి ఉపన్యాసం తరువాత 7గంటల 5 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ ప్రసంగాన్ని ప్రారంభించారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్ బైతుల్ హంద్ ఫుల్డా శంఖుస్థాపన కార్యక్రమాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగం.

తషహుద్, తవూజ్ మరియు తస్మియా తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా ప్రసంగించారు:

ముందుగా నేను ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథిలకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను. మీరందరు జమాఅత్ సభ్యులు కాకపోయినా కూడ, ఈ నగర వాసులైనందుకు, జమాఅత్ సభ్యులతో అనుబంధాన్ని పెంచుకున్నందుకు, ఆ అనుబంధాన్ని కొనసాగించుటకు, కొనసాగిస్తున్నట్లుగా తెలియపర్చుటకు , అహ్మదీయులు ప్రేమతో అందిస్తున్న చేతిని ప్రేమతో పట్టుకోవడానికి ముందుకు వస్తున్నట్లుగా తెలుపడానికి మీరు మా కార్యక్రమానికి వచ్చారు. దీని ద్వారా మీరందరు అల్లాహ్ తాలా అనుగ్రహంతో విశాల దృక్పథాన్ని కల్గిన వారని, ఆ విశాల దృక్పథంతోనే ఈ వాతవరణంలో ఎదుటివారు ఏ మతానికి చెందిన వారైనను స్నేహపూర్వక బంధాలను నిలబెట్టాలని చూస్తున్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా మాకు ఈ ప్రాంతంలో మస్జిద్ నిర్మించుకునే భాగ్యాన్ని కల్పించడం వలన మేము మనస్ఫూర్తిగా దేవునికి కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాము. ఇన్షా అల్లాహ్ కొద్ది రోజులలోనే ఈ మస్జిద్ నిర్మాణం పూర్తి అవుతుంది. ఈ మస్జిద్‌కు మస్జిద్ బైతుల్ హంద్ అని నామకరణం చేయడమైనది. ఈ పేరులో "అల్లాహ్ తాలాను స్తుతించబడును" అనే విశిష్ట లక్షణము గలదు. ఎందునగా దేవుడు ఒక్కడే స్తుతించబడుటకు అర్హుడు. పైగ అతడు ఒక్కడే స్వచ్ఛమైన పొగడ్తకు అర్హుడు. మనం మానవులమైనందున ఒకరం మరొకరిని పొగుడుకుంటాము. పొడుగుకోవాలి కూడ. ఒకరి మంచి తనాన్ని చూసి అతని మంచి తనంను గూర్చి చెప్పుకుంటాము. ఇది కూడ దేవుని ఆదేశమే. మీరు ఒకరికొకరు కృతజ్ఞతతో మెలగాలి అని ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మమ్ము ఆదేశించారు. కృతజ్ఞతతో వ్యవహరించడం కూడ ఒక రకమైన పొగడ్తయే. మరల ప్రవక్త గారు ఇలా తెలిపారు: ఒకవేళ మీరు దేవుని దాసులకు కృతజ్ఞతలు తెలుపనిచో దేవునికి కూడ కృతజ్ఞతలు తెలుపనివారే అని చెప్పారు. కావున నేను ముందుగానే మీకు కృతజ్ఞతలు తెలిపాను. ఉన్నత స్థాయికి చెందిన కృతజ్ఞతలు మాత్రం అల్లాహ్‌కే చెందును. అతడే మాకు ఈ మస్జిద్ నిర్మాణానికి అనుగ్రహాన్ని కల్పించాడు. అదే విధముగా ఈ ప్రాంత ప్రజల హృదయాలలో ఈ మస్జిద్‌ను వ్యతిరేకించే బదులు మాకు అన్ని విధాలుగా సహకరించునట్లుగా మా పట్ల ప్రేమను కల్పించాడు. కావున మేము ఇక్కడ ఉన్నవారందరికి, ప్రత్యేకించి మేయర్ గారికి, కౌన్సిలర్ గారికి, ఈ కార్యక్రమానికి వచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాము. (తదుపరి సంచిలో చదువుము)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో ఆస్ట్రేలియాకు చెందిన నాస్రాతుల్ అహ్మదియ్యుల ఆన్‌లైన్ భేటి.**

దివి: 21 మార్చి 2021న ఆస్ట్రేలియాకు చెందిన 13 నుండి 15 సంవత్సరాలు గల 40 మంది నాస్రాతుల్ అహ్మదియ్యులు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో భేటి అయ్యే భాగ్యాన్ని పొందారు. (గత సంచిక తరువాత......)

ప్రశ్న: హైస్కూల్ విద్య ఒత్తిడిని ఏ విధముగా తట్టుకోగలము? ఉన్నత విద్యను మంచిగా ఏ విధముగా అభ్యసించగలము?. అని ఒక బాలిక అడిగిన ప్రశ్నకు హుజూర్ అన్వర్ గారు ఈ విధముగా సమాధానంను ఇచ్చారు:

సమాధానం:- రేపు నేర్పించే పాఠాలను ఈ రోజే ఇంట్లో చదువుకొని వెళ్ళాలి. అప్పుడు టీచర్ క్లాస్‌లో పాఠం చెబుతున్నప్పుడు నీవు సులువుగా అర్థం చేసుకోగలవు. ఇంటికి వచ్చిన తరువాత మరల ఆ పాఠాన్ని ఒకటికి రెండు సార్లు చదువుకోవాలి. అలా చేసినచో మీపై ఎలాంటి ఒత్తిడి ఉండదు. ఆ తరువాత అల్లాహ్ తాలాతో దుఆ చేయాలి. మీరు చేయు దుఆలలో అల్లాహ్ తాలా ఈ పనిని మా కోసం సులువు చేయుము అని దుఆ చేయాలి. హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: విద్యార్థులు తమ 5పూటల నమాజ్‌లలో తమకు విజయాన్ని చేకూర్చమని దుఆలు చేయాలి. ఈ విషయం కూడ విద్యార్థులకు మనశ్శాంతిని కల్గిస్తుంది. వారి చదువుపై గల ఒత్తిడి మరియు ఆందోళన కూడ దూరం అవుతుంది. మరల హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఈ రెండు ఖుర్‌ఆన్ దుఆలను పదే పదే చదువుకోవాలి. రబ్బిజిద్‌ని ఇల్మాన్ మరియు రబ్బిష్‌రహ్‌లి సద్‌రీ వ యస్సర్‌లీ అమ్‌రీ వహ్‌లుల్ ఉఖ్‌దతన్ మిన్ ల్లిసానీ యఫ్‌ఖహూ ఖౌలి లను క్రమం తప్పకుండా దుఆలు చేయాలి.

ప్రశ్న: మానవులకు నష్టాన్ని కల్గించే మధ్యపానాన్ని అల్లాహ్ తాలా ఇస్లాం ధర్మం కంటే ముందు ఎందుకు నిషేదించలేదు? అని ఒక బాలిక అడిగిన ప్రశ్నకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానం ఇచ్చారు.

సమాధానం:- ఇస్లాం కంటే ముందు ప్రజలు మక్కాలో ఎలాంటి అడ్డు అదుపు లేకుండా ఇష్టం వచ్చినట్లుగా మధ్యాన్ని సేవించేవారు. అధికులు మధ్యపు మత్తులో తూలుతుండేవారు. అయినా కూడ ఆ కాలంలో మధ్యాన్ని ఇష్టపడని వారు కూడ కొంత మంది ఉండేవారు. మధ్యపానం మంచి అలవాటు కాదని వారు ఇస్లాం కంటే పూర్వము కూడ భావించేవారు. అందుకే వారు ఎన్నడు మధ్యాన్ని సేవించలేదు. దీని ద్వారా తెలియునదేమనగా మధ్యపానం మంచిది కాదని, నష్టాన్ని కల్గుస్తుందని ఇస్లాం కంటే పూర్వము కూడ ప్రజలు భావించేవారు. హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు. ఆ తరువాత కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పై ఇస్లామీయ బోధనలను అవతరించసాగాయి. ఆ తరువాత ఇస్లాం ఒక సంపూర్ణ ధర్మముగా వెలిసింది. దేవుడు కూడ తెలిపాడు: మానవునిపై చెడు ప్రభావాన్ని దాల్చునట్టి ఏ వస్తువును కూడ కొద్ది మొత్తంలోనైన ఉపయోగించకూడదని ఆదేశం అవతరించింది. ఈ కారణం చేతనే మనలను మధ్యం సేవించకూడదని ఖుర్‌ఆన్ కరీంలో స్పష్టమైన ఆదేశం గలదు. ఎందుకనగా వాటి వలన మానవుడు తమ విజ్ఞతను, వివేకాన్ని కోల్పోతాడు. పైగా అతడు తన ఆరాధనలలో, దుఆలలో మనస్సును కేంద్రీకరించలేక పోతాడు. అదే విధముగా ఇతరులతో ఉన్నటు వంటి రోజువారి సంబంధాలు కూడ దెబ్బ తింటాయి.

ప్రశ్న:- శవాన్ని పూడ్చిపెట్టడం మంచి పద్దతియా? లేదా కాల్చి బూడిద చేయడం మంచి పద్దతియా? ఈ విషయంలో మనం ముస్లిమేతరులకు ఏ విధముగా నచ్చజెప్పగలము?. అని ఒక బాలిక అడిగిన ప్రశ్నకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానం ఇచ్చారు.

సమాధానం: ఇస్లాం ప్రకారంగా చూసినచో శవాన్ని ఒక వస్త్రంలో చుట్టి, దానిని ఒక దుప్పటిలో భద్రపర్చి సమాధిచేయాలి. ఆపై ఒక పేరు పలకను పెట్టించాలి. ఆ తరువాత నుండి వారిని గుర్తుపెట్టుకోవాలి. అంతేగాని శవాన్ని కాల్చి బూడిద చేయకూడదు. ఇదే మంచి పద్దతి. ఆ శవాన్ని అలాగే ఉంచాలి. ఆ తరువాత మిగిలిన వ్యవహారాలన్నింటిని అల్లాహ్‌కు వదిలి వేయాలి. కొంత కాలం తరువాత ఆ శవం స్వయముగా కుళ్ళిపోతుంది. ఎముకలు మిగిలిపోతాయి. ఇవి ఇస్లామీయ బోధనలు. పురాతన కాలం నుండి ఇలాగే కొనసాగుతూ వస్తుంది. మరల హుజూర్ అన్వర్ గారు ఇలా తెలిపారు: ప్రజలందరు ఇతర మతస్థుల ఆచార వ్యవహారాలను తప్పకుండా గౌరవించాలి. అంతేగాని పరస్పరం భిన్నాభిప్రాయాలను వ్యక్తపర్చుకుంటూ రాగద్వేషాలను పెంచుకుంటూ ఒకరి నుండి మరొకరు విడిపోకూడదు. ఒకరు మరొకరి ఆచార వ్యవహారాలను చులకన చేయకూడదు, హేళన చేయకూడదు. హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: ప్రతీ మతంలో శవాన్ని గౌరవించే విధానం భిన్నముగా ఉంటుంది. శవాన్ని పూడ్చిపెట్టడం ఇస్లామీయ పద్దతి. ఒకవేళ మనం ఇతరులతో చర్చించకుండా ఉన్నచో, వారి బోధనలను దూషించకుండా ఉన్నచో వారు మనతో ఎందుకు దురుసుగా వ్యవహరిస్తారు. మన మతం గురించి చెడు అభిప్రాయాలను ఎందుకు వ్యక్తపరుస్తారు?. మన మతపరమైన బోధనలపై ఆరోపణలు ఎందుకు చేస్తారు?. మీరు ఇలాంటి అంశాలపై చర్చలు చేయకుండా ఒకరు మరొకరి ఆచార వ్యవహారాలను గౌరవించుకుంటూ మత సామరస్యతను నెలకొల్పాలి. ఒకరు మరొకరిని గౌరవించుకోవాలి. అందరు కలిసి మెలసి జీవించడానికి ఇదొక మంచి విధానం.

ఈ కార్యక్రమం మధ్యలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారికి ఆస్ట్రేలియా మరియు ప్రత్యేకించి సౌత్‌వాలెస్‌లో వచ్చిన భారి వరదలను గూరించి తెలియజేయడం జరిగింది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అందరు సురక్షితముగా ఉండడానికి, వరద బాధితుల నష్టనివారణ చర్యల కోసం దుఆలు చేశారు.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 24 ఆగష్టు 2021)

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో ఆస్ట్రేలియాకు చెందిన మజ్లిస్ అన్సారుల్లాహ్ జాతీయ స్థాయి కార్యవర్గ సభ్యుల ఆన్‌లైన్ భేటి.**

దివి: 6 మార్చి 2021వ తేదిన ఆస్ట్రేలియాకు చెందిన మజ్లిస్ అన్సారుల్లాహ్ జాతీయ స్థాయి కార్యవర్గ సభ్యులు మరియు ప్రాంతీయ ఖాయిదీన్‌లు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో ఆన్‌లైన్ సమావేశ భాగ్యాన్ని పొందారు. హుజూర్ అన్వర్ గారు ఈ సమావేశంను తమ కార్యాలయం (ఇస్లామాబాద్, టెలిఫోర్డ్) లో ఆసునులై ప్రారంభించారు. కార్యవర్గ సభ్యులు మాత్రం ఆస్ట్రేలియాలో ఉన్నటు వంటి మస్జిద్ బైతుల్ హుదా సిడ్నీ యొక్క ఖిలాఫత్ ప్రాంగణం నుండి సమావేశమైయ్యారు. 65 నిమిషాల పాటు కొనసాగిన ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు వివిధ శాఖలను ఆధారం చేసుకొని వారి వారి కార్యవర్గ నివేధికలను సమర్పించారు. ఆ తరువాత ప్రశ్నల ద్వార హుజూర్ అన్వర్ నుండి మార్గదర్శకాలను, సూచనలను పొందారు.

సమావేశ ప్రారంభంలోనే హుజూర్ అన్వర్ గారు కోవిడ్ ఎలా ఉన్నది?. సమావేశానికి వచ్చిన వారు మాస్కులు ఎందుకు ధరించలేదు? అనే అంశాలపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందుకు ఒక సభ్యుడు " హుజూర్ ఆస్ట్రేలియాలో కోవిడ్ చాలా వరకు అదుపులో ఉన్నది. చాలా వరకు ఆంక్షలను తొలిగించారు. మరో రెండు మూడు రోజులలో మిగిలిన ఆంక్షలను కూడ తొలిగించే ప్రయత్నంలో ఉన్నారు. అందుకే మాస్క్ ధరించలేదు" అని సమాధానం ఇచ్చాడు. ఆ తరువాత హుజూర్ అన్వర్ గారు దుఆ చేయించారు.

సమావేశ మధ్యలో హుజూర్ అన్వర్ గారు మజ్లిస్ అన్సారుల్లాహ్ సభ్యులు 5 పూటల నమాజ్‌ను క్రమం తప్పకుండా సలపాలని సూచించారు. హుజూర్ అన్వర్ మరల ఇలా అన్నారు: అన్సార్‌లు తమ భవిష్యత్తును గూర్చి చింతించుకోవాలి. ఇక్కడి అన్సార్‌లు నూటికి నూరు శాతం నమాజ్ సల్పువారు కావలెను. అన్సార్‌లు ఏమంటున్నారు. అన్సార్‌ల వయస్సు పెరుగుతుంది. కావున వారు ఇంకా చింతించవలసిన అవసరం ఉన్నది. ఒక కవి ఈ విధముగా వ్రాసాడు:

వక్త్‌కా పంచి ఉడ్తా జాయే – ఉమర్‌క సాయ ఘట్‌తా జాయే

అందుకే ఈ విషయాన్ని ఆలోచించినచో ఇంకా ఆందోళన చెందాలి. కావున అన్సార్‌లు చివరికి 5 పూటల నమాజ్‌లనైన క్రమం తప్పకుండా చదవాలి. అవకాశం ఉన్నవారు తప్పకుండా సామూహికముగా నమాజ్ సల్పుటకు ప్రాధాన్యతనివ్వాలి. ఒకవేళ వారి నమాజ్ సెంటర్ లేదా మస్జిద్ చాలా దూరంగా ఉన్నచో తమ తమ ఇళ్ళలో సామూహికముగా నమాజ్ చేసుకొను ఏర్పాట్లు చేయాలి. చివరికి వారి భార్య పిల్లలు నమాజ్ చదవడం కొనసాగించినచో తరువాత వచ్చే తరాల వారికి కూడ నమాజ్ సల్పే అలవాటు పడుతుంది. 5 పూటల నమాజ్‌ల, సామూహికముగా నమాజ్ సల్పడం, నమాజ్ యొక్క ప్రాధాన్యత వంటివి వారిలో జనిస్తాయి. ఇందుకు గాను ప్రత్యేకమైన కార్యాచరణను రూపొందించుకోవాలి. అదే విధముగా ఖుర్‌ఆన్ కరీం పారయణం చేయడం, ఖుర్‌ఆన్ కరీంను సూక్తుల అర్థాన్ని చదవడం వంటివి అలవాటు చేయాలి. ఇందుకోసం అన్సార్‌లకు ధ్యూటిని అప్పగించాలి.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 25 AUG 2022 Issue No. 34.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

వారి పిల్లలు నమాజ్‌లు చేస్తున్నారా? లేదా? ఖుర్‌ఆన్‌కరీంను చదువుచున్నారా? లేదా? అనే ఆంశాలను అన్సార్‌లు తమ ఇళ్ళలో పర్యవేక్షణ చేస్తుండాలి. ఇది కూడ అన్సార్‌ల బాధ్యతయే. అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఏదైన ఒక ఉపదేశాన్ని ఇంట్లో వినిపించినచో దాని వలన శిక్షణ పరమైన జ్ఞానం మెరుగుపడుతుంది. మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలం నుండి దూరముగా వెళ్ళుచున్నాము. కాలం కూడ దూరమవుచున్నది. కావున రాబోవు తరాల వారిని కాపాడుకోవడం కోసం మన పిల్లలకు సరైన క్రమ శిక్షణను ఇవ్వడం కూడ అన్సార్‌ల బాధ్యతయే అవుతుంది. అన్నింటికి మించిన బాధ్యత ఇది. ఒకవేళ నేడు అన్సార్‌లు ఈ తరాల వారిని కాపాడుకోలేక పోయినచో కొన్ని సంవత్సరాల తరువాత వచ్చే తరాల వారిని అదుపు చేయడం చాలా కష్టతరం అవుతుంది. ఆయా దేశాలలో ఉన్న వారందరు చివరికి ప్రపంచీకులుగానే మిగిలిపోతారు.

సమావేశం మధ్యలో కూడ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఖుర్‌ఆన్ పారయణంను గూర్చి మరల శ్రద్ధను కల్పించారు. ఈ క్రమంలోనే మీ అన్సార్‌లు నూటికి నూరు మంది ఖుర్‌ఆన్ కరీంను చదవగల్గుతున్నారా? అని ప్రశ్నగా, అందుకు ఒక మిత్రుడు 3% అన్సార్‌లు చదవలేక పోతున్నారు అని హుజూర్ అన్వర్ కు సమాధానం ఇచ్చారు. హుజూర్ అన్వర్ గారు మరల ఇలా సూచనలిచ్చారు:

వారికి కూడ నేర్పించడం కోసం తగిన ఏర్పాట్లు చేయండి. ఇందుకోసం సంకోశించకూడదు. చాలా మంది ముసలి అన్సార్‌లు కూడ ఎంతో ఉత్సాహంతో చదువుతుంటారు. నేను నిన్న ఒక వ్యక్తిని గూర్చి ప్రస్తావించాను. ఘూనా దేశస్తుడైన ఒక హాఫిజ్ గారు మృతి చెందారు. వారి పేరు బోటెంగ్. వారి వయస్సు 48 సంవత్సరాలు. వారు తమ ఉచ్చరణను సరి చేసుకోవడం కోసం మరల ఖాయిద మరియు ఖుర్‌ఆన్‌ను చదవడం ప్రారంభించారు. కావున ఇందులో సిగ్గుపడాల్సిన అవసరం ఏ మాత్రం లేదు. దేవుని గ్రంథము. నేర్చుకోవడంలో ఎలాంటి తప్పు లేదు. సరిగ్గా ప్రయత్నించినచో తప్పకుండా సఫలీకృతులవుతారు. అంతేగాని ప్రయత్నిస్తాము అని మాత్రం అనకూడదు.

హుజూర్ అన్వర్ గారు శ్రమాధాన సెక్రటరి గారికి కొన్ని సూచనలు ఇచ్చారు. దేశం మొత్తంలో విశృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టండి. హుజూర్ అన్వర్ గారు ఇలా సూచించారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను చూసినచో అడువులకు మంటలు అంటుకోవడం వలన చాలా వరకు అడువులు నాశనం అయ్యాయి. కావున ఈ పరిస్థితులలో మొక్కలను నాటవలసిన ఆవసరం ఇంకా ఎక్కువగా ఉన్నదని గుర్తుంచుకోవాలి.

ఆ తరువాత హుజూర్ అన్వర్ గారు రెండవ స్థాయి అన్సార్‌ల వ్యాయామ కార్యక్రమాలను గూర్చి ఎంత మంది అన్సార్‌లు సైకిల్ తొక్కగలరు? అని అడిగారు. అందుకు ఒక మిత్రుడు 97 మంది త్రొక్కగలరు అని సమాధానం ఇచ్చాడు. వారిలో 32 మంది అన్సార్‌లు రెండవ స్థాయికి చెందినవారు. 65 మంది అన్సార్‌లు మొదటి స్థాయికి చెందినవారు అని, వీరు తమ వద్ద సైకిల్స్‌ను పెట్టుకోవడమే గాకుండా క్రమం తప్పకుండా సైకిల్‌ను త్రొక్కుతుంటారని వివరించాడు. హుజూర్ అన్వర్ గారు ఇలా సూచనలు ఇచ్చారు. మిగిలిన అన్సార్‌లకు కూడ సైకిల్ త్రొక్కడంను నేర్పించండి. చివరికి దగ్గరి ప్రాంతాలనైన సైకిల్‌పై ప్రయాణించమని చెప్పండి. ఇలా సైకిల్‌ను త్రొక్కుతు వారు తమ పరిసరాలను కూడ శుభ్రముగా ఉంచుటలో పాత్రను పోషించునట్లు చూడాలి.

ఈ సమావేశంలోనే ఒక అన్సార్ మిత్రుడు కుటుంబ వ్యవహారాల రీత్య సమస్యలను వివరిస్తూ విడాకుల సమస్య రోజు రోజుకు పెరుగుచున్నది . ఈ సమస్యను ఎలా అరికట్టాలి? అని హుజూర్ అన్వర్‌ను అడిగారు.

అందుకు హుజూర్ అన్వర్ గారు ఇలా పరిష్కారంను చూపారు. నిజానికి చూసినచో ప్రాపంచికత చాలా ఎక్కువైపోయింది. సహనం, ఓర్పు తగ్గిపోతున్నాయి. భార్య మరియు భర్తల మధ్య రెండు వైపుల తప్పులుంటాయి. ధర్మానికి ప్రాపంచికతపై ప్రాధాన్యతను ఇస్తామని వాగ్దానాలు చేస్తుంటారు కాని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు తెల్పిన అనగా మీరు సంబంధాలను చూస్తున్నప్పుడు ప్రాపంచికతను చూడడానికి బదులుగా, అందాన్ని, సంపదను చూడడానికి బదులుగా ధార్మికత గల సంబంధాలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వండి అని తెల్పిన విషయాన్ని మాత్రం పట్టించుకోవడం లేదు. ఒకవేళ ఈ ఆంశాలను దృష్టియందుంచుకున్నచో సమస్యలు చాలా తక్కువగా తలెత్తుతాయి. లేదా ప్రాపంచిక మన అహ్మదియ్య సమాజంపై కూడ ప్రభావాన్ని చూపుతుందని చెప్పాలి. అందుకే సంస్కర్ణ సంఘంలోని శిక్షణ సెక్రట్రరి జమాఅత్ పరంగా, సెక్రట్రరి లజ్నా శిక్షకురాలు మహిళల పరంగా, శిక్షణ కార్యదర్శి ఖుద్దాముల్ అహ్మదియ్య పరంగా, శిక్షణా ఖాయిద్ అన్సార్‌ల పరంగా అందరు కలిసి మెలసి తమ తమ పరిసరాలలో శిక్షణ తరగతుల నిర్వాహణ వైపు ఎక్కువగా శ్రద్ధచూపాలి. మనం ధర్మానికి ప్రాపంచికతపై ప్రాధాన్యతను ఇస్తామని వాగ్దానం చేస్తున్నాము. అయినా కూడ మనం అట్టి వాగ్దానంను ఆచరణ పరంగా పూర్తి చేయడంలేదు. అందుకు భిన్నముగా నడుచుకుంటున్నాము. ఫలితముగా ప్రాపంచిక కోరికలు రోజు రోజుకు పెరిగిపోతుంటాయి. యువకులలో, యువతులలో సహనం, ఓర్పు వంటివి పూర్తిగా తగ్గిపోతున్నాయి. నేడు మన ముందుకు వస్తున్న మరొక ఆరోపణ ఏమిటనగా పెద్దలు కుదుర్చిన వివాహాలు మా వ్యక్తిత్వానికి అనుకూలంగా లేవు. అందుకే మా బంధాలు విడిపోతున్నాయి, వివాహాలు తెగిపోతున్నాయి అని ఇస్లాంపై ఆరోపణలు చేస్తుంటారు. ఇది కూడ సరికాదు. ప్రపంచం మొత్తంలో ఈ భావాలనే అధికులు అలవర్చుకుంటున్నారు. ప్రాపంచిక పరమైన భావాలు. ఈ భావాలు ఆలోచనలు మన సమాజంలోకి కూడ చొరబడ్డాయి కావున మనం కూడ ఇలాంటి సమస్యలను ఎదుర్కొకుంటున్నాము.

మొదటి సమస్య ఏమిటనగా వివాహం జరిగింది. విడాకులు కూడ తీసుకున్నారు. రెండవ సమస్య ఏమిటనగా యువతులకు మంచి సంబంధాలు రావడం లేదు. ఆ తరువాత కుటుంబ సమస్యలు. ఒకవేళ యువతులకు మంచి శిక్షణను ఇచ్చినచో అన్సార్‌లు తమ పిల్లలకు మంచి క్రమ శిక్షణను నేర్పించినచో ఖుద్దాములు తమ సోదరులకు మంచి లక్షణాలను నేర్పించినచో వారందరికి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవచనాన్ని అనగా ధర్మానికి ప్రాపంచికతపై ప్రాధాన్యతనివ్వండి. వారి ధార్మికతకు ప్రాధాన్యతనివ్వండి అని అర్థమయ్యే విధముగా చెప్పినచో, శిక్షణనిచ్చు లజ్నా యువతులకు ధర్మంపై స్థిరంగా ఉండాలని నేర్పించినచో, ధార్మికతకు ప్రాధాన్యత నిచ్చు విధముగా తీర్చిదిద్దినచో జరుగబోయే వివాహాలు కూడ విజయవంతం అవుతాయి. సఫలీకృతమవుతాయి. కాని ప్రాపంచికతకు ప్రాధాన్యతనిచ్చువారిని చూసినచో వారి బంధంలో నెమ్మది నెమ్మదిగా పగుల్లు ఏర్పడుతాయి. ఇది ఒక సుదీర్ఘమైన, స్థిరత్వంతో కూడుకున్న వ్యవహారం. కావున శిక్షణా సభ్యులందరు, సంస్కర్ణ శాఖలకు సంబంధించినవారు ఇందుకోసం కృషి చేస్తుండాలి. జమాఅత్ వ్యవస్థయే చక్కదిద్దుతుంది అని కేవలం జమాఅత్ వ్యవస్థపైనే వదిలివేయకండి. అన్సార్‌లు తమ పిల్లలకు శిక్షణను ఇవ్వండి, దుఆలు చేస్తూ సంబంధాలను చూడండి. ఆc ఆ తరువాత కూడ కొన్ని సందర్భాలలో కొన్ని సమస్యలు తలెత్తుతాయి. కాని అవి ఒకటి రెండు సమస్యలుగానే ఉంటాయి. సాధారణంగా మనం సరైన విధానంలో ప్రయత్నించినచో ఈ సమస్యలు కూడ ఉండవు.

( వర్చువల్ సమావేశం కొనసాగుతుంది. .......మిగితా వివరాలు రాబోవు సంచికలో చదవగలరు)

☆☆☆☆☆

**నూరుల్ ఇస్లాం శాఖ:**
**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz